కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 30 మే 2025
సంపుటి: 15, సంచిక: 53, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## కవిత మాటలను నమ్మడానికి సిద్ధంగా లేరు

కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతూ మీడియాతో ఈటల రాజేందర్



2

## గద్దర్ అవార్డు అరుదైన గౌరవం

అల్లు అర్జున్

గద్దర్ అవార్డులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం



2

# డైలాగులతో కాలం గడుపుతున్న మోడీ



ఇందిరా గాంధీ స్ఫూర్తితో ముందడుగు వేయండి

పాక్‌తో యుద్ధం అర్థంతరంగా ఎందుకు ఆపారు

గుండె ధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు


జైహింద్ ర్యాలీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు

**మేడ్చల్ మే 29(నిఘా న్యూస్):**

పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్థాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని, యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ ..మిగతా 2లో

# కేటీఆర్‌కు.. కవిత వార్నింగ్!

ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా..!



కేసీఆర్ మాత్రమే మా నాయకుడు ఆయనను నడిపించే మొగోళ్లు మీరు?

- బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్రలు
- పట్టు తప్పుతున్న పార్టీని రక్షించు కోవడమే లక్ష్యం
- పార్టీలో నేనుంటే బీజేపీలో చేరడం కుదరదని కుట్రలు
- తాను అసలే మంచి దాన్ని కాను, నోరు విప్పితే తట్టుకోలేరు
- పార్టీ పనులను జాగృతి తరపున చేస్తున్నాను
- కేటీఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత

తన లేఖ, లీక్ వీరులను పట్టుకోమంటే గ్రీకు వీరులు దండెత్తారు

ట్వీట్లతో సరిపెడుతున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యాచరణ శూన్యం



### ప్యాకేజీలకు అలవాటుపడ్డ బీజేపీ నేతలు

ఈ విషయం ప్రతి కార్యకర్తకు తెలుసు

కవిత వ్యాఖ్యల నేపథ్యంలో రాజాసింగ్ కామెంట్స్

2



తల్లి చెల్లిని గెంటేసినోళ్లను...

# ప్యాలెస్‌కే పరిమితం చేశారు

వైనాట్ 175 అంటే ప్రతిపక్ష హెూదా కూడా దక్కలేదు

రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేసిన జగన్

దేవుని గడప కడపలో మహానాడు సూపర్ సక్సెస్: మంత్రి లోకేష్

**కడప మే 29 (నిఘా న్యూస్):**

దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. తిరుమల తొలి గడప, దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెప రెపలాడుతోందని అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం. 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. ..మిగతా 2లో



### అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూ మాత

భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**ఖమ్మం మే 29(నిఘా న్యూస్):**

జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని ..మిగతా 2లో

### ఢిల్లీకి చేరిన మాదిగ వర్గం ఎమ్మెల్యేలు

మంత్రివర్గంలో చోటు కోసం డిమాండ్

2

# బెంగాల్‌లో దయలేని ప్రభుత్వం దారుణాలు



పశ్చిమ బెంగాల్‌కు కొత్త శక్తిని నింపాల్సిన అవసరం ఉంది

బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛ

బెంగాల్ ర్యాలీలో మమతపై విరుకుపడ్డ మోడీ

**కోల్‌కతా మే 29 (నిఘా న్యూస్):**

ప్రస్తుతం బెంగాల్ రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్, మాల్డాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్ దువార్‌లో జరిగిన ర్యాలీలో ..మిగతా 2లో



### మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే

2

### నా కష్టం నాకోసం కాదు నన్ను నమ్మిన జనం కోసం



అహంకారంతో విర్రవీగే వాడికి ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పారు

టీడీపీ అధికారం కోసం పుట్టిన పార్టీ కాదన్న చంద్రబాబు

**కడప మే 29 (నిఘా న్యూస్):**

ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకే తెలుగుదేశం పార్టీ పుట్టిందని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. రాయలసీమ గర్జన రాష్ట్రమంతా ..మిగతా 2లో

### నకిలీ పాస్ పోర్టులతో నైజీరియన్ల తిష్ట

అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

ఆధార్ కార్డులతో సహా సకల సౌకర్యాలు

నేరాలు చేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్ల యత్నం

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి



2

# బెంగాల్‌లో దయలేని ప్రభుత్వం దారుణాలు

మొదటి పేజీ తరువాయి...

ప్రధాని మోడీ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఇండియా వికసిత్ భారత్‌గా మారాలంటే, పశ్చిమ బెంగాల్‌ను కూడా వికసిత్ పశ్చిమ బెంగాల్‌గా మార్చడం ముఖ్యమని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు కొత్త శక్తిని నింపాల్సిన అవసరం ఉందని,జ్ఞానం విజ్ఞాన కేంద్రంగా 'మేక్ ఇన్ ఇండియా' కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జికి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది. ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజ నిర్ధారణ కమిటీ- ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడాన్ని ఎత్తిచూపింది. ఈ వ్యవహారం భాజపా చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోదీ ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే, అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా..? బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛనిచ్చారు. ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీ పరిష్కారం కాదని మోదీ దుయ్యబట్టారు. ఈ ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఆ ఆపరేషన్ ఇంకా పూర్తికాలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరపున ప్రకటిస్తున్నాను. ఏప్రిల్ 22 జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర



ఆగ్రహం వ్యక్తమైంది. సిందూరం శక్తి ఏంటో మన ఆర్మీ ఉగ్రవాదులకు రుచి చూపించింది. మనం వారి ఇంట్లోకి ప్రవేశించి, మూడుసార్లు దాడులు చేశామని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలని అన్నారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రయిక్స్, 2019లో జరిగిన బాలాకోట్ దాడులు, ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా ప్రస్తావించారు.

## ఢిల్లీకి చేరిన మాదిగ వర్గం ఎమ్మెల్యేలు

**న్యూఢిల్లీ మే 29 (నిఘా న్యూస్):** తెలంగాణ కేబినెట్ విస్తరణ వివాదం ఢిల్లీకి చేరింది. కేబినేట్‌లో తమకు అవకాశం ఇవ్వాలని మాదిగ సామాజికవర్గం ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీలో నలుగురు తెలంగాణ కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు మకాం వేశారు. అడ్లూరు లక్ష్మణ్, మందుల సామేల్, కవ్వం పల్లి సత్యనారాయణ, లక్ష్మి కాంతారావు ఢిల్లీకి వెళ్లారు. వీరు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను వీరు కలువనున్నారు. మంత్రివర్గ విస్తరణలో తమ సామాజిక వర్గ ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని ఖర్గే, కేసీ వేణుగోపాల్‌ను నలుగురు ఎమ్మెల్యేలు కోరనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం గురించి సీఎం, పీసీసీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌కు తెలిపే ఢిల్లీకి వచ్చామన్నారు. తమ న్యాయమైన డిమాండ్ అన్నారు. మాదిగ కులస్తునికి ఖచ్చితంగా కేబినెట్‌లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిగ సామాజికవర్గం పెద్ద సామాజిక వర్గమన్నారు. తమ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం జరగాలంటే మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గ ప్రతినిధి ఉండాలన్నారు. మాదిగ వర్గం మొదటి నుంచి కాంగ్రెస్‌కు అండగా ఉందని తెలిపారు. మాలలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల తమకు అభ్యంతరం లేదని చెప్పారు. మంత్రివర్గంలో ఎవరుండాలనేది నిర్ణయించేది అధిష్టానం కాబట్టి ఢిల్లీకి వచ్చామన్నారు. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ఖచ్చితంగా స్థానం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. మొదటి కేబినెట్ ఏర్పాటులోనే తమకు అవకాశం దక్కుతుందని భావించామని ఇప్పుడు రెండోసారి కేబినెట్ విస్తరణ జరుగుతుంది. కాబట్టి ఇప్పుడు మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మాదిగ సామాజిక వర్గంలో ఏ ఎమ్మెల్యేకు అవకాశం ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని నలుగురు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

## మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ మే 29 (నిఘా న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడిరచింది. కాగా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు, ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడిరచారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారించిన సుప్రీం ధర్మాసనం, ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది.

## గద్దర్ అవార్డు అరుదైన గౌరవం

**హైదరాబాద్ మే 29 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడు (పుష్ప-2) అవార్డు దక్కింది. దీనిపై తాజాగా అల్లు అర్జున్ ఎక్స్ వేదికగా స్పందించారు. తనకు ఈ అవార్డును ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపాడు. పుష్ప-2 సినిమాకు గాను తొలిసారి బెస్ట్ యాక్టర్ అవార్డు తీసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ గౌరవాన్ని నాకు కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఉత్తమ నటుడిగా అవార్డు పొందిన ఘనత అంతా మా డైరెక్టర్ సుకుమార్, ప్రొడ్యూసర్లు, మా మూవీ టీమ్ కే దక్కుతుంది. ఈ అవార్డు నా ఫ్యాన్స్ కు అంకితం చేస్తున్నాను. అభిమానులు చూపించే అవాజ్యమైన ప్రేమ, మద్దతు నాలో స్ఫూర్తిని నింపుతూనే ఉంటాయి' అంటూ అల్లు అర్జున్ రాసుకొచ్చారు. ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తున్నారని ఇక నుంచి పోడు సాగుగుర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాల్లో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేదు.ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3,500 ఇల్లు కాకుండా ఐటిడిఎ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.

## డైలాగులతో కాలం గడుపుతున్న మోడీ

మొదటి పేజీ తరువాయి...

యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడిరచామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే,ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం, మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు.

## నా కష్టం నాకోసం కాదు
## నన్ను నమ్మిన జనం కోసం

మొదటి పేజీ తరువాయి...

మార్మోగాలని కడపలో జరుగుతున్న మహానాడు బహిరంగ సభలో సీఎం స్పష్టం చేశారు. జనసముద్రంతో కడప నిండిపోయిందని, రాష్ట్రంలో అన్ని దారులూ కడప వైపే దారి తీయటంతో నగరం దిగ్బంధమైందని చెప్పారు. దేవుని గడపలో జరిగిన తొలి మహానాడు రెస్పాన్స్ అదిరి సూపర్ హిట్ అయిందని తెలిపారు. మంచి చేస్తే శాశ్వతంగా అండగా ఉంటామని కడప ప్రజలు చాటారన్నారు. ఇప్పటికే 10 అసెంబ్లీ స్థానాల్లో 7 గెలిచి సత్తా చాటిన మనం 2029 ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇక వైఎస్సార్సీపీ అడ్రస్ గల్లంతే: పరిపాలన ఎలా చేయకూడదో వైఎస్సార్సీపీ పాలన ఓ కేస్ స్టడీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వైనాట్‌లు, గొడ్డలి పోట్లు మన రాజకీయం కాదని స్పష్టం చేశారు. ప్రజలకు మంచి చేయటమే మన విధానమన్నారు. క్లైమోర్‌మైన్స్‌కే భయపడని నేను, సమస్యలకు భయపడతానా అని తెలిపారు. నా కష్టం నా కోసం కాదని, నన్ను నమ్ముకున్న జనం కోసమని చంద్రబాబు స్పష్టం చేశారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు మార్చేందుకు ఇటుక ఇటుక పేర్చుతూ ముందుకెళ్తున్నామని వెల్లడించారు.

## కవిత మాటలను
## నమ్మడానికి సిద్ధంగా లేరు

**హైదరాబాద్ మే 29(నిఘా న్యూస్):** నీచ రాజకీయాలు చేసే అలవాటు బిజెపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. భాజపా స్టేట్ ఫైట్ తప్ప స్ట్రీట్ ఫైట్ చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయట పడాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్ దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు.భారాస, భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా, మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి, కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు. రాశారా అని ఈటల ప్రశ్నించారు. ఇకపోతే కొత్తగా ఎవరు పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత, కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు. మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే, పది నెలల్లోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు. గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని, వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు.

## తల్లి చెల్లిని గెంటేసినోళ్లను...
## ప్యాలెస్‌కే పరిమితం చేశారు

మొదటి పేజీ తరువాయి...

జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు. వారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని నారా లోకేశ్ అన్నారు. 175 నియోజకవర్గాలకు గాను 164 సాధించాం ఇది ఆల్ టైం రికార్డ్ అని పేర్కొన్నారు. జెండా పీకేస్తాం అన్నారు. ఇప్పుడు వాళ్ళ పార్టీ ఆఫీసుకు టూలేట్ బోర్డు పెట్టారని ఆరోపించారు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ అడుకునే పరిస్థితి వచ్చింది. ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే,ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా పొలిటికల్ స్క్రీన్ అయినా ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు అంటూ గంభీరఉపన్యాం ఇచ్చారు. సీబీఎన్ అంటే

## నకిలీ పాస్ పోర్టులతో నైజీరియన్ల తిష్ట

**హైదరాబాద్ మే 29 (నిఘా న్యూస్):** హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజేరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను అరెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ లో జోనల్ సైబర్ సెల్స్ ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించు కుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడిరచారు. నైజేరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు. బంగ్లాదేశ్ కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని, ఈ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అడ్డదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సమీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని, ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడిరచారు. హైదరాబాద్ లో సమీర్ తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి వస్తాయని తెలిపారు. అలాగే.. ఫోన్ టాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని సీవీ ఆనంద్ వివరించారు.

## కేటీఆర్‌కు కవిత వార్నింగ్!

**హైదరాబాద్ మే 29(నిఘా న్యూస్):**

కేసీఆర్ కుటుంబ రాజకీయం ముదరి6 పాకాన పడింది. రాజీకీయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ అలజడి సృష్టిస్తోంది. గాలి బుడగలా ఉన్న ఐక్యత పేలింది. కేసీఆర్ నాయకత్వాన్ని కేటీఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కేసీఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కేటీఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ బిజెపికి గొడుగు కిందకు చేరుస్తున్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్తే ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కేటీఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టు తప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు.బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కేటీఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండిరచలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి, అయినా నీకు నొప్పి ఏందిరా బయ్ ! అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కేటీఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని, తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా, అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్ట్‌లతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడిరచారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101 శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.

## ప్యాకేజీలకు అలవాటుపడ్డ బీజేపీ నేతలు

**హైదరాబాద్ మే 29(నిఘా న్యూస్):**

తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఆమె తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు అడ్డుగా ఉన్న తనను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. అయితే కవిత కామెంట్లపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ది రికార్డు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నానంటూ తెలిపారు. బీజేపీకి చెందిన కొంతమంది నేతలు పెద్ద ప్యాకేజీ లభిస్తే బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారని వ్యాఖ్యానించారు. ప్రతి ఎన్నికల్లో మా వాళ్లు కుమ్మక్కై పోతారు. అందుకోసమే బీజేపీకి ఎంతో నష్టం జరిగిందని రాజాసింగ్ అన్నారు. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేక పోయినది, ఎందుకు అనే విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చెబితే వారిని సస్పెండ్ చేస్తారు. అందుకే కార్యకర్తలు గానీ, నాయకులు గానీ పాపం నోరు మూసుకొని కూర్చుంటున్నారని ఆయన వాపోయారు. ఇదే సందర్భంగా బీఆర్ఎస్‌పై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు నిజమే అని అనుకుంటున్నాని అన్నారు. ఒకవేళ బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పోటీ చేయాలని అనుకుంటే ఎక్కడి నుంచి నిలబడాలి అనేది కూడా బీఆర్ఎస్ వాళ్లే డిసైడ్ చేస్తారన్నారు. గతంలో కూడా ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని అన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను అందజేయడం జరిగింది. వీరిలో కోడూరి చంద్రకళకు 54 వేలు నాయిని గొండ స్వామికి 60 వేలు సోక్కుల కేశవరెడ్డికి 24 వేలను ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు కరుణాకర్ రెడ్డి, మర్కూక్ మండల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

- మర్కూక్ మే 29 (నిఘా న్యూస్):

## కోరుట్ల తహసీల్దార్‌గా కృష్ణ చైతన్య



**కోరుట్ల, మే 29 (నిఘా న్యూస్):** కోరుట్ల మండల తహసీల్దార్ గా సిహెచ్ కృష్ణ చైతన్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు.కోరుట్ల లో పని చేసిన ఇట్యాల కిషన్ కలెక్టరేట్ కు బదిలీపై వెళ్లగా ధర్మపురి మండలంలో పని చేస్తున్న తహసీల్దార్ కృష్ణ చైతన్య ను కోరుట్ల కు బదిలీ చేస్తూ కలెక్టర్ సత్య ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.నూతన బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కృష్ణ చైతన్య కు అధికారులు,సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు

**పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి**

**మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా**



**పెబ్బేరు, మే 29 (నిఘా న్యూస్):** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పెబ్బేరు మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా, ఎస్ఐ యుగంధర్ రెడ్డి లు పేర్కొన్నా రు.పెబ్బేరు పట్టణ కేంద్రంలోని విత్తన విక్రయ దుకాణాల్లో గురువారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా విత్తన విక్రయాల లైసెన్స్ స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ నిల్వ చేసిన విత్తనాల నాణ్యత రైతులకు ఇచ్చే బిల్లుల వివరాలను పరిశీలించారు.

**ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు..**

పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎస్ఐ యుగేందర్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ మున్న సిబ్బంది తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా దుకాణాల్లో విత్తనాలు, పురుగు మందుల గడువు తేదీలను పరిశీలించారు.

## చిన్నారులకు 97.6 శాతం వ్యాక్సినేషన్ విజయవంతం

**హైదరాబాద్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్**



**హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** అనివార్య కారణాల వలన వ్యాధి నిరోధక టీకాలు వేయించుకొని చిన్నారులకు ప్రభుత్వం ప్రత్యేకంగా స్పెషల్ వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించిందని హైదరాబాద్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పెషల్ వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ కార్యక్రమం మే నెల 21వ తేదీన ప్రారంభించి, మే నెల 28వ తేదీ వరకు కొనసాగిందని తెలిపారు. అనివార్య కారణాల వలన వ్యాధి నిరోధక టీకాలు వేయించుకొని చిన్నారులు జిల్లా పరిధిలో 14వేల 501 మంది ఉండగా, 14వేల 148మంది చిన్నారులకు తన పర్యవేక్షణలో ఆరోగ్య సిబ్బంది చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. దీంతో 97.6శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేయడం జరిగిందని గణాంకాలతో సహా వివరించారు. స్పెషల్ వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ విజయవంతం కావడంతో ఆరోగ్య సిబ్బందికి, సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**గోల్కొండ మే 29 (నిఘా న్యూస్)** మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని డాక్టర్ పద్మ గర్భిణీ స్త్రీలకు సూచించారు. గోల్కొండ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పద్మ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు యోగాను అనుసరించి తర్ఫీదు ఇచ్చారు. గర్భిణీ స్త్రీలు యోగా ఆసనాలు చేసే విధానంను చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు డాక్టర్ల సూచనల ప్రకారం క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకుంటూ, ఆరోగ్య నియమావళిలో భాగంగా ప్రతి దినం 30నిమిషాల పాటు సాధారణ యోగ ఆసనాలు చేయడానికి సమయం కేటాయించాలని కోరారు.యోగ ఆసనాలు చేయడంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రశాంతంగా ఉండడం, రక్త సరఫరా సాఫీగా జరగడం, మధుమేహం, రక్తపోటు ఉన్నవారిలో అదుపులో ఉండడం జరుగుతుందని అన్నారు. యోగ ఆసనాలు చేయడంతో తదితర రోగాలు దరి చేరవని గర్భిణీ స్త్రీలకు భరోసా కల్పించారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రసవం సైతం సురక్షితంగా జరుగుతుందని నమ్మకం కల్పించారు.ఈ కార్యక్రమంలో పి. హెచ్.ఎన్ మణిమాల, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్, మే 29 (నిఘా న్యూస్):** తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31న హైదరాబాద్ లోని జల విహార్ లో నిర్వహిస్తున్న 25 వసంతాల రజతోత్సవాల సంబురాల పోస్టర్లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ సమక్షంలో కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుధీర్ మంకాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, బి. విజయ్ శేఖర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో మారుతి సాగర్ సారథ్యంలో జరగనున్న రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శివాజీ, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, కుంట అనిల్ కుమార్, టీయూడబ్ల్యూజె హెచ్ -143 కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి, టెంజు అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, రవీందర్ రెడ్డి, గణేష్ రెడ్డి, రాజిరెడ్డి, రమణ, సంతోష్, సంతోష్ రెడ్డి,కృష్ణ పంతులు, బాన్స్ వాడ వెంకటేష్, జుట్టు సాయిలు, కళ్యాణ్, ఎర్రం పెంటయ్య, అనంతరావు, శివ, సతీష్, ఎన్. శివ కుమార్, పాండురంగం, పి. శివ కుమార్, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మామిడికి గిట్టు బాటు కల్పించాలని కలెక్టర్‌కు వినతి

**మ్యాంగోనగర్‌లో గిట్టుబాటు ధర లేక మామిడి చెట్లలోనే కాయలు వదిలేసిన పరిస్థితి**



**చంద్రగిరి, మే 29 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంకు సంబంధించిన రైతులు మామిడి కాయలకు గిట్టుబాటు ధర కల్పించాలని కలెక్టర్ వెంకటేశ్వర్లుకు సోమవారం తలారి బాలశంకర్, ఇరుగు గురుమూర్తి, చంద్రశేఖర్,రమేష్ రెడ్డి, కృష్ణమూర్తి,రైతు సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేసి విన్నవించుకున్నారు. తిరుపతి జిల్లా రైతులు ప్రభుత్వ సూచనలు, సలహాలలో మామిడి తోటలను విజయ వంతంగా పెంచుకున్నారు. మామిడి తోటల సంరక్షణ, దున్నకం, ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగము, కూలీల రేట్లు,డీజిల్ ధరలు భరించి,పంట విక్రయించి నప్పటికి, ఆశాజనకంగా మామిడి కాయలకు గిట్టుబాటు ధరలు లేవని తెలియజేశారు. తోతాపూరి మార్కెట్ విలువ కనీస ధర రూ.15 కల్పించమని రైతులు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. మార్కెట్ యాజమాన్యం రోజు వారి ధరల రేట్లను నోటీసు బోర్డులో రాయాలని కోరారు. ర్యాంపుల దగ్గర రేట్లను వ్రాయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి మామిడి కాయలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరుతో అన్న, వస్త్రదానం

**ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు**



**పెబ్బేరు, మే 29(నిఘా న్యూస్):** యుగ పురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ పేరుతో పెబ్బేరు మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయంలో బుధవారం అన్నదానం, వస్త్ర దానం ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకుడు ఆర్టిస్ట్ శివకుమార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా అన్నదానం వస్త్రాదానం చేయడం గర్వకారణం అన్నారు. భోజన ప్రియుడు ఎన్టీఆర్ 1983లో అధికారంలోకి వచ్చిన వెనటనే ప్రజలందరూ సంపూర్ణంగా అన్నం చేయాలనీ సంకల్పం తో రెండు రూపాయలకు కిలో బియ్యం, తిరుపతి తిరుమలలో నిత్యాన్నాధనం కార్యక్రమం చేయడం జరిగిందని రామన్ గౌడ్ అన్నారు. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ మాజీ వైస్ చెర్మన్ కర్రెస్వామి గోల్డ్ బాలస్వామి నాగేంద్రం తిరుమలేష్ రాజు శెట్టి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

**కార్పొరేటర్ బండారు శ్రీవాణి**



**రామంతాపూర్, మే 29 (నిఘా న్యూస్):** రాబోయే వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అన్ని డివిజన్లలో ఫాగ్గింగ్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించిన అధికారులు, మొదటగా రామంతాపూర్ డివిజన్‌లో గురువారం ఆధునిక పరికరాలు 8చిన్న మిషన్‌లతో కూడిన ఫాగ్గింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్ శ్రీవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వల్ల వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు చర్యలుగా ఈ ఫాగ్గింగ్ నిర్వహణ జరుగుతోంది తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్. ఈ. మాధవ రెడ్డి, ఏ.ఇ. నరేష్ రెడ్డి, సూపర్వైజర్ మహేందర్, యువమోర్చ నాయకులు మసిరెడ్డి, ప్రభాకర్, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## చిలుకా నగర్‌లో 90కోట్లతో అభివృద్ధి పనులు

**రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ గీత**



**చిలుకానగర్, మే 29 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి రాఘవేంద్ర నగర్‌లో రూ.27లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను పర్యవేక్షించారు. సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా, పనుల్లో నాణ్యత పాటించాలని నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా కాలనీ సభ్యులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని రాఘవేంద్ర నగర్ కాలనీలోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో కాలనీ అసోసియేషన్ సభ్యులకు అతి త్వరలో సీసీ రోడ్డు అందుబాటులోకి తెచ్చే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చిల్కానగర్ డివిజన్లో గత నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 90 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. ముఖ్యంగా అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీ. ఈ. వెన్నెల గౌడ్, ఏఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ ,టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాణాల నారాయణరెడ్డి, కోకొండ జగన్, శ్యామ్, రాఘవేందర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కౌశిక్, సోమేశ్, ఉదయ్, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ నటుడుగా అల్లు అర్జున్

- ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన గడ్డం రవికుమార్
- అల్లు అర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవికుమార్ హర్షం

**హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. బెస్ట్ యాక్టర్‌గా అల్లు అర్జున్ ఎంపికైనట్లు గద్దర్ అవార్డుల జ్యూరీ ఛైర్మన్ జయసుధ తెలిపారు. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ఎంపిక కావడం పట్ల ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం అల్లు అర్జున్ ని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ 14 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప-2 చిత్రంలో నటించిన అల్లు అర్జున్ ఉత్తమ నటుడుగా ఎంపీక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ అవార్డులు అందుకున్న నటుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్‌ను ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి గడ్డం రవికుమార్ అభినందనలు తెలియజేశారు.

## జల్పల్లి తై బజార్‌ను దక్కించుకున్న మన్సూర్ అలీ



**మహేశ్వరం, మే 29(నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ తై బజార్ వేలంపాటలో షాహిన్ నగర్ కు చెందిన మన్సూర్ అలీ రూ. 11 లక్షల 3,500 కు దక్కించుకున్నాడు. వేలంపాటలో చింత కింది నవీన్ గౌడ్, మహమ్మద్ అలీ ఎస్. కే. అమీర్, నాగభూషణం, బర్కత్ అలీ, జైనుద్దీన్ పాల్గొన్నారు. వీరిలో అత్యధికంగా మన్సూర్ అలీ వేలం పాటనుపాడి తై బజారును దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటరావు మాట్లాడుతూ గతంలో రూ.9 లక్షల 90 వేలకు పలకగా ఈసారి రూ.11 లక్షల 3,500 కు పలికిందన్నారు. మున్సిపల్ అధికారులు నిర్ణయించిన ధరలను మాత్రమే తై బజార్లో వసూలు చేయాలన్నారు. అధికంగా వసూలు చేస్తే వేలం పాటను రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి జ్యోతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**మేడ్చల్, మే 29 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ 16వ వార్డుకు చెందిన విజయేంద్ర నాగ లత గత కొంతకాలంగా బ్రెస్ట్ క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్న విషయాన్ని మాజీ కౌన్సిలర్ ఉమ దృష్టికి తీసుకు రావడంతో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి కృషితో పేదరికంలో ఉన్న నాగలత వైద్యానికి అయ్యే ఖర్చులను సహాయంతో నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కు లక్షా 50వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ భాస్కర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జగన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు హాజరైన చంద్రగిరి నేతలు

**చంద్రగిరి, మే 29 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంకు చెందిన టిడిపి మహిళలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ని కలిసి గురువారం మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షునిగా నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా, ఆగస్టు15 నుంచి మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం ప్రకటించిన సందర్భంగా మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో టిడిపి మహిళలు,నాయకులు,నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబర్‌పేట ఫ్లైఓవర్ పై నిలుస్తున్న వర్షపు నీరు



**అంబర్‌పేట, మే 29(నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ పైన భారీగా వర్షపు నీరు చేరుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా నిర్మించిన ఈ ఫ్లైఓవర్‌పై చేరే వర్షపు నీరు వెళ్లేందుకు అధికారులు పలుచోట్ల పైప్ లైన్‌ను ఏర్పాటు చేశారు. అయితే పలుచోట్ల పైప్ లైన్‌లలో మట్టి చేరి వెళ్లేందుకు దారి లేక వర్షపు నీరు ఫ్లైఓవర్‌పై ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ఫ్లైఓవర్‌పై వర్షపు నీరు భారీగా చేరుతుంది. ఫ్లైఓవర్ పైనుంచి భారీ వాహనాలు వెళ్లే క్రమంలో వర్షపు నీరు పక్కన వెళ్లే ద్విచక్ర వాహనదారులపై పడుతుందని పలువురు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఫ్లైఓవర్ పై పారిశుద్ధ్య పనులు సరిగా చేపట్టకపోవడంతో మట్టి, రాళ్లు ఎక్కడికక్కడ దర్శనమిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. వర్షం పడినప్పుడు ఇక్కడ పోగైన మట్టి, రాళ్లు పైప్ లైన్లలో చేరి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వారంటున్నారు.



అహల్య భాయ్ హోల్కర్ 300వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళా పొదుపు సంఘాల సమ్మేళనంలో పాల్గొని నివాళులర్పించిన కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమా యాదవ్, మహిళా నాయకులు.

– కాచిగూడ, మే 29(నిఘా న్యూస్):

## ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ గా నిత్యానంద



**మేడ్చల్, మే 29(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లంపేట మున్సిపాలిటీ కమిషనర్‌గా నిత్యానంద గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ నిత్యానంద మాట్లాడుతూ ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. వార్డ్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి నూతన కమిషనర్ ను శాలువాతో సన్మానించారు.

## మూడు చింతలపల్లి కమిషనర్ గా పవన్ కుమార్



**శామీర్‌పేట, మే 29 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ ఇప్పటివరకు మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో సహాయ కమిషనర్‌గా సేవలందించి పదోన్నతిపై ముదుచింతలపల్లి కమిషనర్ ఇక్కడికి వచ్చి బాధ్యతలు చేపట్టారు.

## వట్టిమర్తిలో ఎల్లమ్మ బోనాల సంబరాలు

### బోనమెత్తిన ప్రియదర్శిని మేడి



**చిట్యాల, మే 29(నిఘా న్యూస్):** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఎల్లమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ బోనాల సమర్పించి సంబరాలు చేసుకున్నారు. ఈ బోనాల పండుగ సందర్భంగా రీషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి గ్రామ ప్రజలతో కలిసి బోనమెత్తి గ్రామంలోని ఆడపడుచులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రియదర్శిని మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ఆడపడుచులందరూ, ప్రజలు, కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించామని అన్నారు.

# ఉద్యమకారుల డిమాండ్లపై ప్రభుత్వంతో చర్చిస్తా



### భరోసా కల్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, మే 29 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడి సాధించుకున్న ఉద్యమకారుల విషయంలో ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తాలూకా చైర్మన్ పి.వెంకట్రాంరెడ్డి తదితర నాయకులు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఆయా సమస్యలకు సంబంధించిన డిమాండ్లను వినతిపత్ర రూపంలో సమర్పించారు. ఉద్యమకారుల డిమాండ్లను వెంకటరామిరెడ్డి వివరిస్తూ నియోజక వర్గ కేంద్రంలో అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి. ఉద్యమ కారుల అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఉద్యమ కారుల కుటుంబాలకి 10లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి. ఉద్యమ కారుల కోసం రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఉద్యమకారులకు గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని చైర్మన్ వెంకటరామిరెడ్డి కోరారు.

◆ దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శంకర్ అమరవీరుల స్థూపం తెలంగాణ తల్లి విగ్రహం ఉద్యమకారులకు 250 గజాల స్థలం పై సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు వెంకట్రాం రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ గౌడ్, బాలు నాయక్, జాంగారి రవి, రవి కుమార్ గౌడ్, జాంగారి నర్సింహులు, అదెల్ల రాజు,మేకల వెంకటేష్, సుధాకర్, న్యాయవాది వాహేద్ ఘోరీ,విఠల్, రవూఫ్, సింగపగ శివ కుమార్, కాకునుర్ శివ రాములు, మహేందర్, ప్రసాద్, సురేష్, రజక మల్లేష్, తిగపుర్ సాయిలు, మెటే శ్రీనివాసులు, ఎల్లోజీ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు



**వికారాబాద్, మే 29 (నిఘా న్యూస్):** క్షయ వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దని పూడూరు మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ దేవిక రెడ్డి వెల్లడించారు. పూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పూడూరు ఆరోగ్య ఉప కేంద్రంలో డాక్టర్ దేవిక రెడ్డి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ ముక్త అభియాన్ లో భాగంగా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. శిబిరంలో మొత్తం 70 మంది పాల్గొనగా 48 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇందులో మధుమేహ వ్యాధిగ్రస్తులు, రక్తపోటుతో ఉన్నవారు, 60 సంవత్సరాల పైబడిన వారు, క్షయ వ్యాధి ఉన్న వారి ఇంటి కుటుంబ సభ్యులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, డాక్టర్లను సంప్రదించి డాక్టర్ల సూచనల ప్రకారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన మాత్రలు అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. క్షయ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్. ఎన్ అనిత, ఆరోగ్య కార్యకర్త భీమమ్మ, ల్యాబ్ టెక్నీషియన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఛలో వరంగల్ పిలుపు

### మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి వరంగల్‌కు తరలి రావాలి: భైరపోగు శివకుమార్ మాదిగ



**అల్వాల్, మే 29 (నిఘా న్యూస్):** పద్మశ్రీ అవార్డుతో తిరిగి వస్తున్న మందకృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున తరలి రావాలని ఎం ఆర్ పీఎస్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి భైరపోగు శివకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ నెల 27న ఢిల్లీలో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారం అందుకోవడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అన్నారు.ఢిల్లీ నుండి పద్మశ్రీ అవార్డుతో ఈనెల 31న వరంగల్ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా మందకృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలకడానికి మేడ్చల్ జిల్లా నుండి పెద్ద ఎత్తున వరంగల్ కు రావాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయిలో మాదిగ, మాదిగ ఉప కులాలు, ప్రజలు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు విద్యార్థులు, మేధావులు, అభిమానులు కార్యకర్తలు కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. తర తరాలుగా అంటరాని తనానికి, అవమానాలకు సమాజ ఆదరణకు దూరమైన మాదిగ జాతి ఇప్పుడిప్పుడే మందకృష్ణ మాదిగ పోరాటం వల్ల గుర్తింపు పొంది హక్కులను సాధించుకుంటుం దని తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పీ ఎస్ సీనియర్ నాయకులు బచ్చలకూర సురేష్, రమేష్, బాలపిర్, పరుశురాం, మధు, మన్నెం, పొగాకు కురుమయ్య, రాము, మధు, కృష్ణ, ఆనంద్, రాజు, ప్రేమ్, రాయుడు, శివ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి: సిపిఎం

**వలిగొండం, మే 29(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మరింత ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలను సాధించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపు నిచ్చారు. గురువారం మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో మే డే ముగింపు ఉత్సవాలలో భాగంగా రేకల లక్ష్మమ్మ, రామయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రేకల లక్ష్మీనారాయణ సహకారంతో టేకుల సోమారం ఉన్నత పాఠశాలలో 2024 సంవత్సరానికి చెందిన అత్యధిక మార్కులు పొందిన పదవ తరగతి మొదటి, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు నగదు బహుమతితో పాటు 2025 సంవత్సరానికి చెందిన మొదటి ద్వితీయ తృతీయ విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అనేకమంది పేద బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధిస్తున్నారని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు మొత్తం సమాజంపై ఉందన్నారు.

ప్రభుత్వాలు ఇప్పడి ముబ్బడిగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలకు అనుమతులు ఇస్తూ లక్షల రూపాయలు తల్లిదండ్రుల నుంచి దోపిడీ చేస్తున్నారని దీంతో పాఠశాలలు విద్యార్థులు లేక మూసివేతకు గురవుతున్నాయని ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలను కాపాడేందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహకారాన్ని ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రేఖల లక్ష్మీ నారాయణ సేవలు అభినందనీయమని, ఇదే ఆలోచనలతో ప్రతి పాఠశాలలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో దాత రేఖల లక్ష్మీనారాయణ, స్కూల్ టీచర్లు రమాదేవి అలీ షరీఫ్, పిఎన్ఎం జిల్లా



కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, దుబ్బ లింగం, సిపిఎం శాఖ కార్యదర్శి చేగురి నగేష్, నాయకులు పల్సం లింగం, దేశపాక రవి,నరసింహ ప్రవీణ్, నారగోని శంకర్, ఎండి.రఫిక్,చేగురి గోపాల్, తండ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో ఆరోగ్యం : ఐటీడిఏ పిఓ

**చింతూరు, మే29 (నిఘా న్యూస్):** యోగ చేయటం ప్రతి వ్యక్తికి ఆరోగ్యానికి మంచిదని ఐటిడిఏ పి ఒ అపూర్వ భరత్ పేర్కొన్నారు. గురువారం 11వ అంతర్జాతీయ యోగా డే దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం శబరి నది ఒడ్డున యోగా శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో ఉద్యోగులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపు కోవాలి




**అంబర్‌పేట, మే 29(నిఘా న్యూస్):** బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కాచిగూడ ఏసిపి వై.హరీష్ కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం చే నెంబర్ మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో కాచిగూడ డివిజన్ శాంతి సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏసీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పండుగను పురస్కరించుకొని భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎస్సైలు, పీస్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో వలస పక్షులకే ప్రాధాన్యత

### పార్టీని నమ్ముకోని గెలిపించినోళ్లకు ప్రాధాన్యత కరువు



**వలిగొండ, మే 29(నిఘా న్యూస్):** వలిగొండ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ నిజాయితీగా ఉండడం వలన 2014 అసెంబ్లీ ఎన్నికల్లో చావు దెబ్బతిన్న కాంగ్రెస్ పార్టీ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ ఉండడం వలన తిరిగి తెలంగాణాలో కాంగ్రెస్ జెండా ఎగురవేసినాము. తొమ్మిదిన్నర సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని వదిలేసి తెరాస, బీజేపీ నుండి తిరిగి వచ్చిన నాయకులే కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్యం చెలాయుస్తున్నారు. పార్టీని నమ్ముకుని పని చేసిన వాళ్లకు ప్రాధాన్యత లేదని ఆయన అన్నారు. వీళ్లందరిని త్వరలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకవేళ్లుతాము అదే విధాంగా తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టికీ తీసుక వెళ్లుతాము అని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## మాజీ వైస్ ఎంపీపీకి ఎమ్మెల్యే ఘన నివాళి



**వలిగొండ, మే 29(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన మాజీ వైస్ యంపిపి బొడ్డు సులోచన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి అంతిమ యాత్రలో పాల్గోన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి

### చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ మే 29 (నిఘా న్యూస్):** పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో సీఎం సహాయనిధి వరం లాంటిదని, ప్రజా ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం బాలసముద్రంలోని ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 93 మంది లబ్ధిదారులకు 37 లక్షల 43 వేల 5 వందల రూపాయల చెల్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచిందని, స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో చికిత్స పొంది కార్యాలయంలో ఇచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలను చూడకుండా వారికి సహాయం అందిస్తున్నామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్ఓసి ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. విద్యా,వైద్యం సమపాలుగా అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్ సుధీర్ కుమార్ హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థి సమస్యలపై చర్చించారు.

– ఆలేరు, మే 29 (నిఘా న్యూస్):

# సీఎం సహాయ నిధి అందజేసిన రవీందర్ గౌడ్



**తూప్రాన్, మే 29 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ 11వ వార్డు పడాలపల్లి లోని మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందించారు. లబ్ధిదారులైన వెంగలి స్వామి13 వేలు నడిపల్లి యాదమ్మ 22 ,500, తుప్పతి బిక్షపతి 22, 500, తుప్పతి మల్లమ్మ 12, 500, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్న హస్తంగా పనిచేస్తుందని పేద కుటుంబాలకు ధైర్యాన్ని కలిగిస్తుందని వారన్నారు. ఇందులో మాజీ సర్పంచ్ బొంది వెంకట్ గౌడ్, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు లంబరాజు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ కానుకుంట సుదర్శన్, వెంగలి మహేష్ తదితరులు ఉన్నారు.

# ఈ వారం అన్నదానం చేసిన యశ్వంత్



**శ్రీకాళహస్తి, మే 29 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 46వ వారంగా బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, ఏర్పేడు మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ యాదవ్,శీను, ఉదయ్, ముని కుమార్, దినేష్, రాజా, సాయి, మునిచంద్ర, వీర మహిళలు, శారద, గాయత్రి, బత్తేమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా దంపతుల వివాహ వార్షికోత్సవం



**వరంగల్, మే 29 (నిఘా న్యూస్):** రాష్ట్ర దేవాలయ ఆటవీశాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్ అధ్యక్షుడు బొట్ల ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో వారి వివాహ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగినది కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 13వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దాసరి రాజశేఖర్ నేత కృతం శ్రీనివాస్ దావూడు విజయరావు ఎంకే బాబు పోరండ్ల సుదర్శన్ మడికొండ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జైహింద్, జై భారత్ సదస్సుకు తరలిన కాంగ్రెస్ నేతలు



**అల్వాల్, మే 29 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలు మేరకు గురువారం జైహింద్ జై భారత్ సదస్సుకు కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం నాయకులు తరలి వెళ్లారు. గండి మైసమ్మ నిజాంపేట బాచుపల్లి రోడ్డు కే జి ఆర్ కన్వెన్షన్ లో జరిగిన సమావేశానికి నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ అధ్యక్షులు, నిమ్మ అశోక్ రెడ్డి, కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, రాజ్ జితేంద్రనాథ్, నాయకులు లక్ష్మీకాంతరెడ్డి బొబ్బిలి సురేందర్ రెడ్డి సూర్య కిరణ్, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, రాజసింహారెడ్డి, దిడ్ల స్వామి ,శ్రీనివాస్ గౌడ్, ఉదయ్, కృష్ణ గౌడ్, సంజీవ్ కుమార్, భాస్కర్, వీనస్ మేరీ, పద్మ, శకుంతల నాయుడు, భబిత, జ్యోతి, రమాదేవి, గాయత్రి, శశికళ పాల్గొన్నారు.

# మహానాడుకు భారీగా తరలిన నేతలు



**అవుకు, మే 29 (నిఘా న్యూస్):** కడప జిల్లాలో జరుగుతున్న మహానాడు సభకు అవుకు మండలం నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఎడమకంటి ఉగ్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మహానాడు సభకు 200 వాహనాలలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. టిడిపి నాయకులు కార్యకర్తలు కోసం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. అనంతరం మహానాడు సభా ప్రాంగణంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఎడమకంటి ఉగ్రసేనారెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి కలిశారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఎడమ కంటి ఉగ్రసేనారెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, దంతల రమణ, వెంకటరమణ నాయక్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### చిరు వ్యాపారుల జోలికిరావొద్దు..

# కార్మిక భవనం కట్టితీరాల్సిందే

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్, మే 29 (నిఘా న్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీ కార్మిక విభాగం మాజీ అధ్యక్షులు ముత్తోజు సత్యనారాయణ రావు సంస్మరణ కార్యక్రమాన్ని కార్మిక మాసోత్సవాల్లో భాగంగా గురువారం లష్కర్ బజార్ హమాలీ అడ్డా వద్ద నిర్వహించారు. మొదట సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ తల్లి రాజేశ్వరికి, భార్య నిర్మలకి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సత్యనారాయణతో 30 ఏండ్ల అనుబంధం కార్మికుల హక్కుల సాధన కోసం సత్యనారాయణ రావు పోరాడారు. ఆర్టీసీలో పని చేసినప్పుడు ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధన కోసం కొట్లాడారు. పదవీ విరమణ పొందిన అనంతరం సైతం రిటైర్డ్ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడారు. కార్మిక మాసోత్సవాల్లో భాగంగా సత్యనారాయణ పేరిట కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, కార్మికులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుతాం వీధి, చిరు వ్యాపారుల జోలికి వెళ్లొద్దు చిరు వ్యాపారుల హక్కులను కాలరాయొద్దు చిరు వ్యాపారుల చట్టం,వారికి హక్కులు ఉన్నాయి. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు అన్యాయానికి గురవుతున్నాయి. ఆటో కార్మికుల జీవితాలు ఆగం అయ్యాయి. కార్మిక, కర్షకుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. ఈ సంస్మరణ సభలో పాల్గొన్న దాస్యం వినయ్ భాస్కర్ ని హనుమకొండ చౌరస్తా చిరు వ్యాపారులు కలిసి వారి గోడు తెలిపారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు, సీనియర్ నాయకులు గొర్రె విజయ్, కార్మిక నాయకులు నాయిని రవి, రవీందర్ రెడ్డి, సంజీవ్, ఇస్మాయిల్, రాజు, భిక్షపతి, శివకుమార్, శ్రీధర్ రెడ్డి తదితరులు తెలిపారు.

# బక్రీద్ సందర్భంగా పోలీసుల శాంతి సమావేశం



**ముషీరాబాద్, 29 మే (నిఘా న్యూస్):** బక్రీద్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులు మత పెద్దలు, స్క్రాప్,ప్లాస్టిక్, స్కిన్ మర్చంట్ వ్యాపారస్తులతో పోలీసులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ పోలిస్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు సహా చిక్కడపల్లి ఎసిపి రమేష్, ఇన్స్పెక్టర్ రాజు నాయక్, బోలక్పూర్ సెక్టర్ ఎస్సై, లక్ష్మీ నారాయణ, ఎస్సై సిపి రెడ్డి కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం ఇన్స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్రజలు బక్రీద్ రోజున అందరూ ఏకతాటిగా ఒకరినొకరు కలిసి మెలిసి పోలీసులు, మున్సిపల్ ఇతర సంబంధిత అధికారులకు సహకరిస్తూ చెత్త చెదారం, కుర్బాని చేస్తున్న పశువుల మలాన్ని ఇంకా ఇతర వెస్టేజ్ ను రోడ్డుపై ఎక్కడ బడితే అక్కడ వేయకుండా ఇతరులకు ఇబ్బంది కలుగజేసే విధంగా ఉండకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ ప్లాస్టిక్ కవర్లను వాడుతూ పరిశుభ్రంగా ఉండేలా ముస్లిం సోదరుల ప్రవర్తన ఉండాలని కోరారు. అనంతరం ఎసిపి రమేష్ మాట్లాడుతూ ముస్లింసోదరులు పోలీసులకు సహకరిస్తూ తమ పండగను జరుపుకోవాలని మత పెద్దలను కోరారు. ఎలాంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడకుండా నిబంధనల మేరకు శుభ్రత పాటిస్తూ బక్రీద్ పండగను జరుపుకోవాలని కోరుతూ అలాగే ఎవ్వరు కూడా అన్యమతస్తులను నొప్పించకుండా చట్ట విరుద్ధమైన గోవులను వధించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు రాజకీయ నాయకులు,వ్యాపార వేత్తల ప్రసిడెంట్లు బస్తీల్లో అందరికీ అవగాహన కల్పించాలని అలాగే శుక్రవారం నమాజు అనంతరం మసీదుల వారిగా అనౌన్స్ చేసి అందరిని జాగృతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఎండియు వాహనాల ఆపరేటర్లను కొనసాగించాలి

### తిరుపతి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి కందారపు మురళి



**తిరుపతి, మే 29 (నిఘా న్యూస్):** ప్రజా పంపిణీ వ్యవస్థలో వినియోగదారుల ఇంటికి నేరుగా సరుకులు సరఫరా చేస్తున్న మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్లు (ఎం.డి.యు) లను జూన్ 1 నుండి నిలిపేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించి ఆపరేటర్లు, అసిస్టెంట్లను కొనసాగించాలని సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని సిఐటియు ప్రధాన కార్యదర్శి గంగారం మురళి ఆ ప్రకటనలో తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో 9,260 మొబైల్ వాహనాల ద్వారా కోట్లాది మంది లబ్ధిదారులకు ఇంటికే సరుకులు చేరవేస్తున్నారు. ఈ వాహనాలపై ఆధారపడి ఆపరేటర్లు, అసిస్టెంట్లు 18,520 మంది ఉన్నారు. ఒక్కో వెహికల్ ను రూ.5.75 లక్షలకు బ్యాంకు నుండి ప్రభుత్వం ఆపరేటరు కు లోన్ క్రింద ఇప్పించింది. ప్రతినెలా ఆపరేటర్లు రూ.3 వేలు ఈఎంఐ క్రింద చెల్లిస్తున్నారు. వీరి సేవల మూలంగా లబ్ధిదారులు, డీలర్లు షాపుల వద్ద పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా పోయింది. సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఉపాధి కోల్పోకుండా వారికి మొబైల్ వ్యవస్థ తోడ్పడింది. వృద్ధులు, వికలాంగులకు ఏజెన్సీ ప్రాంతాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇటువంటి వ్యవస్థను మే 1న జరిగిన మంత్రివర్గ సమావేశంలో జూన్ 1 నుండి రద్దు చేసి డీలర్ల వ్యవస్థను పునరుద్ధరిస్తూ తీర్మానించడంతో 18,520 మంది వీధిపాలయ్యే ప్రమాదం ఏర్పడింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎం.డి.యు వ్యవస్థను కొనసాగించాలి. ఆపరేటర్ల, అసిస్టెంట్ల వ్యవస్థను కొనసాగిస్తూ ఉత్తర్వులను జారీ చేయాలని సిఐటియు కోరుతున్నది. ఉపాధి రక్షణ కోసం వీరు నిర్వహిస్తున్న ఆందోళనా పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నది. తొలుత అధికారంలోకొస్తే ఎవర్ని ఉద్యోగాల నుండి తొలగించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. ముందస్తు నోటీసులుగానీ ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించకుండా ఆపరేటర్లు, అసిస్టెంట్లను తొలగించడం దారుణం. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వీరిని కొనసాగించాలని కోరుతున్నామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తెలిపారు .

# రహదారుల నిర్మాణం తోనే అభివృద్ధి సాధ్యం

### హై లెవెల్ బ్రిడ్జి పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క



**కొత్తగూడెం, మే 29 (నిఘా న్యూస్):** మారుమూల గ్రామాలు, పల్లెలు అభివృద్ధి చెందాలంటే రహదారులు, రవాణా సౌకర్యాల తోటే సాధ్యపడుతుందని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు, వయోవృద్ధుల శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత కొత్తగూడెం నుండి పెనుబల్లి రోడ్డు 0/600 వద్ద 6.50 కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి పనులకు ఆమె గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హైదరాబాద్ వంటి మహానగరాలు, కొత్తగూడెం వంటి పట్టణాలు అభివృద్ధి చెందాయి అంటే కేవలం రహదారులు రవాణా వ్యవస్థ వల్లనే అని, అందువల్లనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో మారుమూల ప్రాంతాలకు రహదారులు వేసేందుకు ప్రణాళికలు చేపడుతున్నారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐటీడీఏ ద్వారా కూడా నిధులు మంజూరు చేయించి ప్రతి గ్రామానికి రోడ్డు వేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. అంగన్వాడీలకు ప్రభుత్వం తీపి కబురు చెప్పిందని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి అంగన్వాడి టీచర్ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్, నెల రోజులు సెలవు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరు స్తుందన్నారు. సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ క్రింద ఇప్పటికే నియోజకవర్గంలో పలు ప్రాంతాలకు బ్రిడ్జిల, రహదారుల నిర్మాణాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మంత్రి సీతక్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీపీఐ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



గాంధీనగర్ డివిజన్ వై జంక్షన్ సమీపంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సాయి కృష్ణ కర్రీ పాయింట్ యజమాని వికాస్ యాదవ్ ఆహ్వానం మేరకు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ పాల్గొని స్థానిక పెద్దలు కళ్యాణ్ తో కలిసి కర్రీ పాయింట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మహంకాళి జిల్లా అధ్యక్షులు మద్దూరి శివాజీ, బీజేపీ నేతలు ఆనంద్ రావు, అరుణ్ కుమార్, జ్ఞానేశ్వర్, స్థానికులు ఖాన్, రామా రావు, రామ్ బాబు హెూటల్ నిర్వాహకుడి కుటుంబ సభ్యులు ఆకాశ్ యాదవ్, అశుతోష్ యాదవ్, దేవేందర్ యాదవ్, చందా దేవి, లిక్కి దేవి తదితరులు పాల్గొన్నారు.

- ముషీరాబాద్, 29 మే (నిఘా న్యూస్):

# డిగ్రీ కళాశాలలో దోస్త్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం




**ఉప్పల్, మే 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం దోస్త్ 2025 ద్వారా రెండవ దశ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఇంటర్మీడియట్ లో పాసైన విద్యార్థులు లో మే 30 నుండి జూన్ 8వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయ్ కుమార్ తెలిపారు. బిఏ, బికాం బిఎస్సీ ఎంపిసి, ఎపిసిఎస్,బిజెడ్సి మొదలైన కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వెబ్ ఆప్షన్ లలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మొదటి ఫేజ్ లో కళాశాలలో సీటు పొందిన విద్యార్థులు కళాశాలలో చేరే ఆసక్తి గల విద్యార్థులు ఉప్పల్ కూరగాయల మార్కెట్ వద్ద గల కళాశాల కార్యాలయంలో సంప్రదించగలరని దోస్త్ / అడ్మిషన్ల సమన్వయ కర్త జె. విశ్వనాథ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాల సిబ్బందిని 8985927019 ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు.

# పంపిణికి సిద్ధంగా పచ్చి రొట్ట విత్తనాలు

### మండల వ్యవసాయాధికారి షేక్ మున్నా



**పెబ్బేరు, మే 29 (నిఘా న్యూస్):** వాన కాలంలో ఎరువులుగా దుక్కులలో వేసే పచ్చిరొట్ట విత్తనాలు పంపిణికి సిద్దంగా ఉన్నాయని పెబ్బేరు మండల వ్యవసాయాధికారి షేక్ మున్నా ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై జీలుగులు, జనుము, నాన్ సబ్సీడీపై వరి విత్తనాలు పంపిణికి సిద్ధంగా ఉన్నాయన్నారు. జిలుగులు 30 కేజీలు 134 బస్తాలు, జనుము, అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీలుగులు 30 కేజీల బస్తా 50 శాతం సబ్సిడీ పోను రూ.2138 లకు,సబ్సిడీపై లభిస్తుందన్నారు. కావలసిన రైతులు తమ వెంట పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ జిరాక్స్ తీసుకొని అయా ప్రాంతాల ఏఈవోలను సంప్రదించాలన్నారు.

# గోపరాజు పల్లిలో కార్మికుల ఉత్సవాలు



**వలిగొండ మే 29(నిఘా న్యూస్):** వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు కళాకారుల బృందంతో ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత సంఘం రాష్ట్ర నాయకులు గాజుల అంజయ్య గ్రామ శాఖ నాయకులు సలిగంజి నరసింహ గాజుల వెంకటేశం గాజుల మల్లయ్య రాజయ్య రుద్ర పెల్లి లింగయ్య సలిగంజి మురళి కృష్ణ డప్పు కళాకారుల బృందం పాల్గొన్నారు.

# గొంగిడి సునీత కుమార్తె నిశ్చితార్థం



**ఆలేరు, మే 29 (నిఘా న్యూస్):** గండిపేట లోని సవ్య కన్వెన్షన్ హాల్లో జరిగిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చిన్న కుమార్తె హర్షిత గొంగిడి నిహాంత్ ల నిశ్చితార్థానికి హాజరి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి పార్లమెంటు బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేశం. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి చిరుమర్తి లింగయ్య మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భువనగిరి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక హోదా కల్పించాలి



**సికింద్రాబాద్, 29 మే (నిఘాన్యూస్):** లష్కర్ జిల్లా సాధన సమితి గురువారం లేఖ రాసి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్‌కు అందజేశారు. కమిటీ సభ్యులు తమ లేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పంపారు. 1959 వరకు ప్రత్యేక కార్పొరేషన్ గా కొనసాగిన సికింద్రాబాద్‌ను 1960లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం జరిగింది. అప్పటి నుండి సికింద్రాబాద్ నియోజక వర్గం నిధులు ఇతర ప్రాంతానికి తరలి పోవడం అనంతరం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ యంసిగా విస్తరించడం జరిగింది. ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిన అభివృద్ధి మాత్రం గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాలకు తరలి వెళ్తున్న క్రమంలో సికింద్రాబాద్ ప్రజలను తీవ్ర మనస్థాపనికి గురించేస్తుంది. తదనంతరం పరిణామాలు సికింద్రాబాద్ మరో ఓల్డ్ సిటీ గా మిగిలి పోతుందనే ఆవేదన వ్యక్తం చేస్తుంది. రోడ్ల విస్తరణ, నూతన ఫ్లైఓవర్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచక పోవడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోకపోవడం లాంటివి కలచివేస్తుంది. ప్రభుత్వం సికింద్రాబాద్ ప్రజల్ని నిర్లక్ష్యం చేస్తోందన్న భావం వ్యక్తం అవుతుందన్నారు. 2006 వ సంవత్సరంలో సికింద్రాబాద్‌కు 200 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రకటించిన 200కోట్ల నిధుల విడుదల కూడా రాజశేఖరరెడ్డి మరణంతో మరుగున పడిందన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరానికి ఎన్ని నిధులు కేటాయిస్తున్నా అవి సికింద్రాబాద్ ప్రజల కు అందడం లేదన్నారు. ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయడం, శివారు మున్సిపాలిటీలను జీహెచ్ ఎంసీ లో కలపడం లాంటి చర్యలు సికింద్రాబాద్ ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తుందన్నారు. కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ ప్రజల కోరిక మేరకు సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక హోదా కల్పిస్తూ ఒక సీనియర్ ఐ,ఏ,ఎస్ అధికారిని నియమించి సికింద్రాబాద్ ప్రజల కు న్యాయం చేయాలనీ కోరారు.



## మహానాడు సభకు తరలిన మూలే సోదరులు

**కొలిమిగుండ్ల, మే 29 (నిఘాన్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని గోరుమానుపల్లె గ్రామానికి చెందిన మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి ఆయన సోదరుడు మూలె హుస్సేన్ రెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి కడప జిల్లాలో జరుగుతున్న మహానాడు సభకు గ్రామానికి చెందిన కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున తరలి వెళుతున్నట్లు మూలే రామేశ్వర్ రెడ్డి గురువారం తెలిపారు. కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట గ్రామానికి చెందిన తోట అమర్నాథరెడ్డి, తోట నాగమల్లారెడ్డి,బందర్ల పల్లె కళ్యాణ్‌రెడ్డి విశ్వనాథరెడ్డి కోటపాడు శివ రామిరెడ్డి, శివారెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి అంకిరెడ్డిపల్లి గ్రామం నుండి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నుపూస రామచంద్రారెడ్డి, కనకాద్రిపల్లె గ్రామం నుండి వి ఆర్ లక్ష్మీరెడ్డి, పెద్దిరెడ్డి, సర్పంచ్ శివశంకర్, ఇంకా నాయకులు కార్యకర్తలు కలిసి మహానాడు సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నాయకులు కార్యకర్తల కోసం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు.



## బండారి రాజిరెడ్డి బాటలో అభివృద్ధికి కృషి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**సైనిక్‌పురి, మే 29 (నిఘా న్యూస్):** నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డిని కోల్పోవడం బాధాకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో బ్రమ్మ కుమారిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బ్రమ్మ కుమారులు తదితరులు పాల్గొన్నారు.

## జైహింద్ యాత్రకు భారీగా బయలు దేరిన నేతలు



**ఉప్పల్, మే 29 (నిఘా న్యూస్):** ఆపరేషన్ సింధూర్‌ను బిజెపి పార్టీ నీచ రాజకీయాలకు వాడుకుంటుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్– పాకిస్థాన్ దేశాల మధ్య కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారని ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సైనికులకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ తీరును ఎండగడుతూ, బీజేపీ తీరును నిరసిస్తూ యావత్తు దేశమంతా అండగా ఉందని సంఘీభావం తెలపాలన్న సంకల్పంతో ఏఐసిసి పిలుపు మేరకు గురువారం జై హింద్ యాత్ర ర్యాలీ, సభ నిజాంపేట్ బాచుపల్లి లో జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం నుంచి పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమానకి ముఖ్య అతిధులుగా ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి , టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ , మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, ఏఐసిసి మాజీ సర్వీస్ మెన్ కమిటీ ఛైర్మన్ కల్నల్ రోహిత్ చౌదరి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీన్ పూర్ లో సారథి గ్రాండ్ హొటల్ ప్రారంభం

### హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**శేరిలింగంపల్లి, మే 29 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ లో నూతన సారథి గ్రాండ్ ను పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. గురువారం అమీన్ పూర్ లో నెలకొల్పిన నూతన హొటల్ ను సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,అమీన్ పూర్,శంకర్ పల్లి మాజీ సర్పంచ్లు కాటా సుధారాణి శ్రీనివాస్,బిసోళ్ల శ్రీధర్,కార్పొరేటర్లు పుష్ప ,పండాల సతీష్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు యజమానులను అభినందించారు. హైదరాబాద్ శివారు ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయని దాంతో హాస్పిటాలిటి రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. అమీన్ పూర్ లాంటి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో అన్ని హంగుల తో హాల్స్, ఆధునిక వసతి, రెస్టారెంట్‌లు ఒకే చోట నెలకొల్పటం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, ఆంజనేయులు, రాకేష్, ప్రదీప్ చారి, దేవేందర్ గౌడ్, రవి, సుభాష్, అశోక్, శ్రీనివాస్, నరేశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో వేసవి యోగా శిక్షణ శిబిరం ముగింపు

### యోగా సాధన శరీరానికి..ధ్యాన సాధన మనసుకు : వరంగల్ ఎమ్మార్వో





**రంగశాయిపేట, మే 29 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల రంగశాయిపేట 42 వ డివిజన్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమం గురువారం ఘనంగా ముగింపు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎమ్మార్వో మహమ్మద్ ఇక్బాల్ హాజరై ఆయన మాట్లాడుతూ యోగ శరీరానికే కాదు మనసుకి కూడా ఆరోగ్యాన్ని ప్రసాదిస్తది యోగాతో పాటు ధ్యానాన్ని కూడా ప్రాక్టీస్ చేయండి ఈ ప్రాక్టీస్ ని ప్రతిరోజు 30 నిమిషాలు చేస్తే జ్ఞాపక శక్తి పెరుగుతుందని అన్నారు. డాక్టర్ మైదం రాజు మాట్లాడుతూ యోగా వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న పిల్లలను ప్రతిరోజు పంపించిన వారి తల్లిదండ్రులను అభినందించారు. యోగ అసోసియేషన్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ కె చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరంలో మీరు నేర్చుకున్న ప్రతి ఒక్క అంశంలో ప్రతిరోజు ఉదయాన్నే ఇంటిదగ్గర పాటించాలి అన్నారు. యోగ గురువు బొలిశెట్టి కమలాకర్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుండి రంగసాయపేటలో క్రమం తప్పకుండా వేసవి యోగా శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నాము. ఈ యొక్క శిక్షణ శిబిరంలో దాదాపుగా 100నుండి 150మంది పిల్లలు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి దాతల సహకారంతో నిర్వహిస్తున్నాము ప్రతి సంవత్సరం కూడా పిల్లలను దృష్టిలో పెట్టుకొని వారి యొక్క ఆరోగ్య రీత్యా యోగ వేసవి శిక్షణ శిబిరాన్ని కొనసాగిస్తున్నాం. దీనికి తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉన్నందున ప్రతి సంవత్సరం కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు.

విశిష్ట అతిథులుగా 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షుడు కైలాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ కే రాజేశ్వరి వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ కోశాధికారి పాకాల రవీందర్ మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్, కాకతీయ సేవాసమితి అధ్యక్షులు మండల నరసింహా రాములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి రావుల బాలరాజు యోగా కోచ్‌లు కోట రజిత మహమ్మద్ పాషా వడ్లకొండ ప్రేమలత సానం మౌనిక అడుప జ్యోతి వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణ పాషా తీగల శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పేరెంట్స్ తదితరులు హాజరయ్యారు.

## మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా కృషి చేయాలి

- మహిళలు ప్రతి రూపాయిని ఆదాయం పెంచే కార్యక్రమాలకు వాడాలి
- మహిళా మార్ట్ ను సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు



ఖమ్మం, మే 29 (నిఘా న్యూస్): ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా మార్ట్ నిర్వహణకు మహిళా సంఘాలు బాధ్యత వహించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు.గురువారం ఖమ్మం, వైరా రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించారు. మహిళామార్ట్ ఏర్పాటుకు దోహదపడిన పలు అంశాలు, మార్ట్ యొక్క ఉద్దేశ్యం, విక్రయించే ఉత్పత్తులు, ఖమ్మం బ్రాండింగ్ విలువ పెంచేందుకు తీసుకున్న చర్యలు వంటి పలు అంశాలను వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. మార్ట్‌లో ఏర్పాటు చేసిన వస్తువులు, ఉత్పత్తులను పరిశీలించి తృణ ధాన్యాలు, పప్పులను మహిళలు ప్యాకింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా వారు తిలకించారు. ధూప్‌స్టిక్, అగర్ బత్తులు వేటితో తయారు చేశారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీ, డీఎఫ్ఓలు పలు ఉత్పత్తులను మార్ట్‌లో కొనుగోలు చేశారు. ఖమ్మం మహిళా మార్ట్ బాగుందని కితాబు ఇస్తూ, వ్యాపారం అనుకూలతకు మహిళా నిర్వాకురాలకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే వేదికగా మహిళామార్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. సమీకృత మార్కెట్‌లో కూడా ఓ స్టాల్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వీటితోపాటు ఆన్‌లైన్‌లో కూడా మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ మాట్లాడుతూ మహిళా ఉత్పత్తుల విక్రయానికి మంచి కేంద్రాన్ని మార్ట్ రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ మార్ట్‌లో మహిళల ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. అటవీ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్ట్‌లో అవకాశం కల్పించాలని, వాటి ద్వారా మహిళలకు మరింత లాభం వచ్చేందుకు వీలుంటుందని తెలిపారు. అనంతరం మహిళా మార్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను సైతం ఉన్నతాధికారులు పరిశీలించి, టీ స్టాల్‌లో టీ ని సేవించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించాలి

### నిరుద్యోగంతోనే చెడు వ్యసనాల వ్యాప్తి : డీవైఎఫ్ఐ నేత చింతల రమేష్

### కారేపల్లిలో డీవైఎఫ్ఐలో భారీగా చేరికలు



**కారేపల్లి, మే 29 (నిఘా న్యూస్):** యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించినప్పుడే దేశా సమగ్రాభివృద్ధి సాధ్యమని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ అన్నారు. గురువారం కారేపల్లిలో డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చింతల రమేష్ మాట్లాడుతూ నిరుద్యోగం దేశాన్ని పీడిస్తుందని, పాలకుల విధానాలతోనే నిరుద్యోగం పెరుగుతుందన్నారు. యువకులకు ఉద్యోగ, ఉపాధీ అవకాశాలు కల్పించక పోవటంతో వారు చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను ఆగం చేసుకుంటున్నారన్నారు. ఒక యువకుడు ఆగమైతే దానిప్రభావం ఆ కుటుంబమీదనే కాకుండా సమాజం మీద పడుతుందన్నారు. నేడు యువత డ్రగ్స్, మద్యం, అన్‌లైన్ బెట్టింగ్, నీలిచిత్రాల కు బానిసలుగా మారుతున్నారన్నారు. డీవైఎఫ్ఐ రక్తదానం, శ్రమదానం, బాధితులకు అండగా పోరాటాలు, యువత ను చైతన్యం చేసి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం చేయటంలో ముందుందన్నారు. యువత పెడత్రోవ పట్టటం దేశానికి ప్రమాదరకమని గుర్తించిన డీవైఎఫ్ఐ యువతను చైతన్యం చేసియటానికి ఈనెల 30 తేది నుండి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చెడు వ్యవసనాలు వద్దు–ఉద్యమాలే ముద్దు అనే నినాదంతో సైకిల్ యాత్రను నిర్వహిస్తుందన్నారు. ఈ సైకిల్ యాత్ర కారేపల్లికి జూన్ 2న రానుందని తెలిపారు. సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

#### డివైఎఫ్ఐలో చేరిన యువకులు..

డీవైఎఫ్ఐ చేస్తున్న సేవ దేశభక్తియుత కార్యక్రమాలకు ఆకర్షితులైన సింగరేణి మండలానికి చెందిన 20 మంది యువకులు ఆదేర్ల వినయ్, గడ్డం దిలీఫ్, భరత్, నరేష్ ఆధ్వర్యంలో గురువారం డీవైఎఫ్ఐలో చేరారు. వారికి డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ కండువాలు కప్పి అహ్వానించారు. యువతకు వెన్నంటే ఉండి వారి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు.

## నకిలీ విత్తనాలపై నిఘా పెంచాలి



### రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి : రైతు సంఘం

**కారేపల్లి, మే 29 (నిఘా న్యూస్):** రైతు పండిచిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతుంటే ప్రభుత్వం మాత్రం సబ్సీడీ ద్వారా రైతులకు అందించే విత్తనాల ధరలను వందశాతం పెంచి రైతులపై భారం మోపుతుందని తెలంగాణ రైతు సంఘం సింగరేణి మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు లు విమర్శించారు. గురువారం కారేపల్లిలో జరిగిన సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు సబ్సీడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలు గత ఏడాదితో పోలిస్తే రెట్టింపు అయ్యాయన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించాలంటూనే భూమిని సారవంతం చేసే సేంద్రియ ఎరువుగా వాడే పచ్చిరొట్ట విత్తనాల ధరలను పెంచటం విచారకరమన్నారు. పంటల దిగుబడి ఆధారపడే విత్తనాల ఎంపిక విషయంలో రైతులు కంపెనీలు అయోమయంలోకి నెడుతున్నాయన్నారు. సందట్లో నకలీ విత్తనాలు మార్కెట్‌లోకి ప్రవేశించి రైతులను నిలువున ముంచే పరిస్థితి ఉందన్నారు. విత్తనాలపై ప్రభుత్వం నిఘా పెంచి నకిలీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని రైతులకు ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చూడలన్నారు. పంటల పెట్టుబడికి రైతులు అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం రైతు భరోసా పైకాన్ని విడుదల చేయాలన్నారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని 60 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించాలనే లేదంటే రైతులను సమీకరించి పోరాటాలకు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వల్లభినేని మురళి, కరపటి సీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు, షేక్ సైదులు, బోజడ్ల గోవిందరావు, పాపినేని నాగేశ్వరరావు, పండగ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.




## అమరత్వం పొందినా ప్రజల హృదయాల్లో కమ్యూనిస్టులకే స్థానం

### జల్లా కోటయ్య వర్ధంతి సభలో ఊట్ల కొండలరావు



**మధిర, మే 29 (నిఘా న్యూస్):** నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అజరామరమైన పోరాటాలు సాగించి అమరులైన కమ్యూనిస్టులు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు. గురువారం మడుపల్లి సిపిఐ కార్యాలయంలో సీనియర్ కామ్రేడ్ అమరజీవి జల్లా కోటయ్య 4వ వర్ధంతిని సిపిఐ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కోటయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చల్లా బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సభలో ఊట్ల కొండలరావు మాట్లాడుతూ జల్లా కోటయ్య ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్ర సురుకైనది అన్నారు. కోటయ్య పార్టీకి అందించిన సేవలు మరవలేమని, అనతి కాలంలోనే మధిర ప్రాంతం లో మంచి నాయకులను కమ్యూనిస్టు పార్టీ కోల్పోవడం దురదృష్ట కరమని భారత కమయునిస్టు పార్టీకి తీరని లోటుగా భావిస్తూ, అమరుల ఆశయ సాధన కోసం మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు పంగా శేషగిరిరావు, అన్నవరపు సత్యనారాయణ, రంగు నాగ కృష్ణ, హేమంత్, మడుపల్లి గ్రామ సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నగదు సాయం

### బిజెపి నాయకులు డా. పగడాల కళి ప్రసాద్





**పరకాల, మే 29 (నిఘా న్యూస్):** పరకాల నియోజకవర్గం సంగెం మండలంలోని కాపుల కనపర్తి, లోహిత, గవిచర్ల గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి హార్దిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండల అధ్యక్షులు చంద్రమౌళి సిఎమ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టికుమార్ స్వామి ఎమ్‌పిటిసి దేశినేని యాదగిరిరావు మండల నాయకులు బుల్లబోయిన కుమారస్వామి బోగ కోటేశ్వర్ శ్రీనివాస్ భూత అధ్యక్షులు బోనాల గోపాల్ అబ్బరబోయిన ప్రభాకర్ ఆవు నూరి రాజు లేదల్ల రమణ కుమారస్వామి గుగులోతు వెంకటేష్ నరహరి సమ్మిరెడ్డి వీరేశం హనుమకొండ స్వామి కూస కరుణాకర్ ఎల్ల గౌడ్ లింగాల శ్రీనివాసరెడ్డి భూత అధ్యక్షులు బాష్పాక అశోక్ రావుల రాజేష్ వెంకటేష్ దండు ప్రశాంత్ బోనాల రాజు నాంపల్లి సంపత్ పులబోయిన రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీపీటీఎఫ్ అవిర్భావదినోత్సం




**కారేపల్లి, మే 29 (నిఘా న్యూస్):** ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జీ.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం టీపీటీఎఫ్ అవిర్భావ దినోత్స వేడుకలను కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. టీపీటీఎఫ్ జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారం చేపట్టగానే హామీ అమలు చేస్తామన్నా సీఎం, హామీలపై స్పందించటం లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐదు డీఏలు పెండిరగ్ ఉన్నాయని, పీఆర్సీ గడువుదాటిందన్నారు. సీపీఎస్ రద్దుకోసం ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారని సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకరాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు పునర్‌ప్రారంభం లోపే వివిధ యాజమాన్యాల క్రింద పని చేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై జూన్ 9న హైదరాబాద్‌లో జేఏసీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండలఅధ్యక్ష ప్రధానకార్యదర్శులు మల్లం హరీష్, బానోత్ శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ గణపారపు వెంకటేశ్వర్లు, ఊడుగు సుధాకర్, బోడ నాగు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణానికి వెలకట్టిన ప్రైవేటు ఆసుపత్రి

- కడుపు నొప్పితో వస్తే కాటికి పంపారు
- వైద్యం పేరుతో లక్షలు గుంజారు
- కేసులు పెట్టకండని బేరానికి దిగిన ఎస్ఎన్ ఆసుపత్రి యాజమాన్యం





**సంగారెడ్డి, మే 29 (నిఘా న్యూస్):** మధ్యతరగతి కుటుంబంలో అనారోగ్యం వస్తే ప్రవేట్ ఆసుపత్రిల వైపు పరిగులు పెడుతున్నారు జనం. మధ్యతరగతి కుటుంబం గంపెడు ఆశలు పెట్టుకొని ప్రవేట్ ఆసుపత్రిలను ఆశ్రయిస్తున్నారు. మంచి వైద్యం అందుతుందని సదాశివపేట ఎస్ ఎన్ ఆసుపత్రిలో మునిపల్లి మండలం కవ్వంపల్లికి చెందిన అన్న పూర్ణ కడుపు నొప్పి బాధతో అడ్మిట్ అయి%శీ%ది. రోగికి అన్ని రకాల వైద్యం అందిస్తమని ఆసుపత్రి డాక్టర్ భారత్ గౌడ్ పేర్కొన్నారు. అన్ని రకాల టెస్టుల కొసం లక్ష రూపాలు కట్టించుకొన్నారు. వార%శీ% రోజుల పాటు వైద్యం అందించారు. పేషంట్ కండిషన్ బాగానే ఉ%శీ%దని నమ్మ బలికారు. ఐదు రోజులు ఐసిలో బాగానే వైద్యం అందుతుందని డ్యూటీ డాక్టర్లు సూచించారు. మళ్ళీ అన్నీ. రకాల టెస్ట్ లు చేసి లంగ్స్ లో నీరు చేరింది మళ్ళీ మెరుగైయిన చికత్స చేస్తున్నామని డ్యూటీ డాక్టర్లు సూచించారు. ఎన్ ఎన్ ఆసుపత్రి రోజుకో మాట చెప్పటంతో అనేక సందేహాలు కలిగిన రోగి బందువులు ఎస్ ఎన్ ఆసుపత్రి డాక్టర్ భారత్ గౌడ్ ను వేడుకొన్నారు. పేషంట్ కండిషన్ బాగానే ఉంది, లంగ్స్ లోకి నీరు చేరింది. వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అంతలోనే ఐసియు నుంచి పేషంట్ జనరల్ వార్డుకు తరలించి చని పోయి%శీ%దని తెలిపారు. ఇప్పటి వరకు మంచి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అప్పుడే ఎలా చని పోయిందని డాక్టర్లను నిలదీస్తూ ఆందోళనకు దిగారు. పేషంట్ కడుపు నొప్పి వస్తుందని అడ్మిట్ ఐతే మీరు ఏమి వైద్యం అందించారని డాక్టర్లను నిలదిశారు. లంగ్స్ లోకి నీరు ఎలా వచ్చి%శీ%దని తెలుపటం ఏమిటని నిలదిశారు. వైద్యం వెనుక దాగి ఉన్న అనర్థం ఊహించనిదిగా ఉందని వాపోయారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కు చెందిన అన్నాపూర్ణ అనే మహిళ, స్వల్పమైన కడుపు నొప్పితో ఎస్ఎన్ ఆసుపత్రిని ఆశ్రయించగా, వైద్యుల నిర్లక్ష్య%శీ%తో ఆమె ప్రాణాన్ని ఎస్ ఎన్ ఆసుపత్రి బలి తీసుకుందని అగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్లు మానవత్వం తుడిచిపెట్టిన వైద్యవిధానంపై విమర్శలకు కారణం డాక్టర్లేనన్నారు.

రోగి అన్నాపూర్ణ ఎస్ఎన్ ఆసుపత్రికి తీసుకెళ్లిన ప్పటికీ, అక్కడి వైద్యులు ఆమెను సరైన వైద్యం అందించాకుండా పరీక్షలు కాటికి పంపించి చేతులు దులిపేసు కొన్నారని ఆరోపించారు. రోగి పరిస్థితి విషమిస్తే హైదరాబాద్‌లోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని సూచించలేరని వాపోయారు. అప్పటికే వైద్యం ఆలస్యం కావడంతో ఆమెను బ్రతికించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా చేశారని రోగి బంధువులు పేర్కొన్నారు. ఆమె మృతికి కారణం ముమ్మాటికీ డాక్టర్ల నిర్లక్షమేనన్నారు. బంధువుల ఆందోళన ఆసుపత్రి యజామాన్యం 8లక్షల రూపాయల నష్ట పరిహారం ఇవ్వటానికి ముందుకు వచ్చారు. రోగి బంధువులు ఆందోళన విరమింప జేశారు. సరైయిన వైద్యులు లేని ఆసుపత్రి ఎందుకు. ఎస్ఎన్ ఆసుపత్రిలో తగినంత వైద్య సిబ్బంది లేరు. నాన్-క్వాలిఫైడ్ సిబ్బందితో ఆసుపత్రి నడుస్తోంద వాదనను బల%శీ%గావినిపించారు. ఐన ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆగటం లేదని వాపోయారు. వెంటనే ఈ ఆసుపత్రిని మూసివేయాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటివి కొనసాగితే మరెన్నో ప్రాణాలు పోతాయనే అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### జిల్లా వైద్య అధికారి ఎన్ఎన్ ఆసుపత్రిపై చెర్యలు చేపట్టాలి..

ఎస్ఎన్ ఆసుపత్రి డాక్టర్లపై తీవ్ర ఆరోపణలు వచ్చినప్పటికీ, జిల్లా వైద్యాధికారి మాత్రం మౌనవ్రతం పాటిస్తున్నారని వాపోయారు. నేరపూరిత సాక్ష్యాల మధ్య జిల్లా వైద్య శాఖ అధికారులు ఆరోగ్య శాఖ మంత్రి నిలబడిన వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని నశింపజేస్తోందని పేర్కొన్నారు. 8లక్షల నష్టపరిహారం చెల్లించేందుకు ఒప్పందం చేసుకున్న ఆసుపత్రి యాజమాన్యం, బాధితులు పోలీస్ కేసులు పెట్టకూడ దంటూ వేడుకుంటున్నట్టు సమాచారం. ఇది మరోసారి వారి తప్పిదాన్ని అంగీకరించడమే కాకుండా, దాన్ని దాచిపెట్టేందుకు చీకటి ఒప్పందాలు చేసుకుంటున్న సంకేతమని తెలుపుతున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రాణాలు పోయాక విచారణలు ఎందుకు వైద్య నిర్లక్ష్యం అణచివేయాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి, అంటూ ప్రజలు మండి పడుతున్నారు. ఎస్ఎన్ ఆసుపత్రిని తక్షణమే మూసివేయాలని, బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైద్య సేవలు ప్రాణాలను కాపాడాల్సిందే గానీ, వాటి కారణంగా ప్రాణాలు పోవడం అంటే అది ఓ సామాజిక హత్యగా ప్రభుత్వం, ఆరోగ్య శాఖ భావించాలని పేర్కొన్నారు. ఈలాంటి ఘటనలు దృష్టిలో పెట్టుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు బలంగా కోరుతున్నారు. ప్రాణం విలువెరుగని వ్యవస్థలపై ఇకనైనా తిరుగుబాటు అవసరమని ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ఆదివారాల్లోనూ రేషన్ పంపిణీ

### జూన్ 1 నుంచే అమలుకు నిర్ణయం
### మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, మే 29(నిఘా న్యూస్):** జూన్ 1 నుంచి దివారాల్లోనూ రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టాం అని, రైస్ స్మగ్లింగ్ అనేది లేకుండా చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి స్వస్తి పలికామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని చెప్పారు. మార్కెట్‌లో ధరల పెరుగుదల ఉంటే, సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. జూన్ ఒకటి నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీకి ప్రభుతం అన్ని ఏర్పాట్లు చేసింది. దాదాపు 29,760 రేషన్ డిపోల ద్వారా ఇచ్చేలా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు- పూర్తి చేసింది. విజయవాడ మధురానగర్‌లోని 218 రేషన్ షాపులో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కవిరీషనర్ సౌరభ్ గౌర్ స్వయంగా పరిశీలించారు. ఈపోస్ మిషన్, ఎలక్ట్రానిక్ కాటా పని తీరును దగ్గరుండి మరీ చెక్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'జూన్ 1 నుంచి రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తాం. 29,760 షాపుల్లో అన్ని ఏర్పాట్లు- చేశాం. గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పేరుతో మాయ చేసింది. వేల కోట్లు- దుర్వినియోగం అయ్యేలా చేశారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టాం. రైస్ స్మగ్లింగ్ అనేది లేకుండా చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈకేవైసీ 96 శాతం పూర్తి చేశాం.. దేశంలోనే ఇది ఒక రికార్డు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి స్వస్తి పలికాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని చెప్పారు. 'కోటి 46 లక్షల రేషన్ కార్డులు ఏపీలో ఉన్నాయి. జూన్ ఒకటి నుంచి 4.40 లక్షల మందికి సరుకులు ఇస్తున్నాం. మార్కెట్‌లో ధరలు పెరుగుదల ఉంటే సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా ఇస్తాం. ప్రతి రేషన్ షాపు ఫొటో తీసి యాప్ ద్వారా ఆన్ లైన్లో ఉంచాం. అన్ని షాపులకు ఈ సాయంత్రానికి సరుకులు చేరుతాయి. ఈపోస్ మిషన్, కాటా, సర్వీసింగ్ ఉచితంగా చేయిస్తున్నాం. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ట్రయల్ రన్ నిర్వహించాం. 218 షాపు డీలర్ పసుపులేటి శివప్రసాద్ ముప్పై యేళ్లుగా డీలర్‌గా ఉన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇళ్లకే వెళ్లి సరుకులు అందజేస్తాం. అన్ని విధాలా డీలర్లను కూడా ఇందుకు సన్నద్ధం చేశాం. 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయి. ఎండియూలు పది శాతం డబ్బులు కట్టారు. మిగతా డబ్బు కార్పొరేషన్ ద్వారా కట్టి.. వాహనాలు వారికే ఇస్తున్నాం. ప్రజలు కూడా రేషన్ షాపుల ద్వారానే ఇవ్వాలని కోరుతున్నారు. 15 రోజుల్లో వారికి వీలున్న సమయాల్లో సరుకులు తెచ్చుకుంటారు. 29,760 రేషన్ షాపుల్లో సరుకులు పంపిణీ ఉంటు-ంది. మార్కెట్లో పెరిగే వస్తువులను బట్టి.. రేషన్ షాపుల్లో తక్కువ ధరకే అందిస్తాం. ప్రతి కుటు-ంబానికి ఆహార భద్రత కల్పించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశం' అని మంత్రి నాదెండ్ల తెలిపారు.

# సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జీలు

### కొలీజియం సిఫార్సులకు కేంద్రం ఆమోదం



**న్యూఢిల్లీ, మే 29 (నిఘా న్యూస్):** సుప్రీం కోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు గురువారం కేంద్రం అంగీకారం. సుప్రీంకోర్టులో ముగ్గురు కొత్త న్యాయమూర్తుల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు గురువారం కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్రమంత్రి అర్జున్ రామ్? మేఘువల్? ఎక్స్?లో పోస్ట్ చేశారు. కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? ఎన్వీ అంజారియా, గుహవటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? విజయ్ బిష్ణోయ్?, ముంబై హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏఎస్? చందూర్కర్?ను కొలీజియం సిఫార్స్ చేసింది. వీటిని సీజేఐతో చర్చించిన అనంతరం రాష్ట్రపతి ఆమోదించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

**జస్టిస్ ఎన్వీ అంజారియా :** గుజరాత్ హైకోర్టులో 1988లో తన కెరీర్ ప్రారంభించారు జస్టిస్ ఎన్వీ అంజారియా. ఆ తర్వాత 2011 నవంబర్ 21న అడిషనల్ జడ్జీగా, 2013 సెప్టెంబర్ 6న శాశ్వత జడ్జీగా నియమితులయ్యారు. అనంతరం 2024 ఫిబ్రవరి 25న కర్ణాటక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ప్రమాణం చేశారు.

**జస్టిస్ విజయ్ బిష్ణోయ్ :** రాజస్థాన్ హైకోర్టులో 1989 జూలై 8న న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు జస్టిస్ విజయ్ బిష్ణోయ్. అనంతరం 2013 జనవరి 8న రాజస్థాన్ హైకోర్టు అడిషినల్ జడ్జీగా, 2015 జనవరి 7న శాశ్వత జడ్జీగా నియమితులయ్యారు. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 5న గుహవటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేశారు.

**జస్టిస్ ఏఎస్? చందూర్కర్ :** ముంబయిలో 1988 జూలైలో తన న్యాయవాద వృత్తిని ప్రారంభించారు జస్టిస్ ఏఎస్ చందూర్కర్. ఆ తర్వాత 1992లో నాగ్‌పూర్‌లో ప్రాక్టీస్ చేశారు. అనంతరం 2013 జూన్ 21న బొంబాయి హైకోర్టులో అడిషనల్ జడ్జీగా నియమితులయ్యారు.

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం తొలిసారి మే 26న సమావేశమైంది. ఆయనతో పాటు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ బి.వి నాగ రత్న ఇందులో సభ్యులుగా ఉన్నారు. వీరు సర్వోన్నత న్యాయస్థానంతో పాటు 10హైకోర్టులకు చెందిన 21మంది న్యాయమూర్తులను 11రాష్ట్రాలకు బది లీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కాగా, జస్టిస్ అభయ్ ఎస్.ఓక్ పదవీ విరమణతో సుప్రీంకోర్టులో ఖాళీ అయిన జడ్జి పోస్టుల సంఖ్య 3కి పెరిగింది. ఈ నేపథ్యంలోనే తాజాగా కొత్త న్యాయమూర్తులను సిఫార్స్ చేశారు.

## పాక్ అధికారిక ర్యాలీలో ఉగ్రదాడి సూత్రధారి

### వార్షికోత్సవ ర్యాలీలో కనిపించిన సైపుల్లా కసూరి

**లాహోర్, మే 29 (నిఘా న్యూస్):** పాకిస్థాన్ మర్కజి ముస్లిం లీగ్ (పీఎంఎంఎల్) ఆధ్వర్యంలో దేశ అణు పరీక్షల వార్షికోత్సవ ర్యాలీని నిర్వహించింది. ఈ ర్యాలీలో రాజకీయ నేతలతో కలిసి పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సైపుల్లా కసూరీ సైతం పాల్గొన్నాడు. ఈ సందర్భంగా సైపుల్లా కసూరీ మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి సూత్రధారిని తానేనంటూ భారత్ ప్రకటించిందన్నారు. ఈ విధంగా తాను ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించానని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ జరిపిన దాడిలో మరణించిన ముద్దస్సర్ షాహీద్ పేరిట పంజాబ్ ప్రావిన్స్‌లోని అల్లాబాద్‌లో ఆసుపత్రులు, రహదారులను నిర్మిస్తామన్నారు. అలాగే అతడి పేరును ఒక సెంటర్‌కు పెడతామని చెప్పారు. ఇక భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుల జాబితాలో ఉన్న తల్హా సయీద్ సైతం ఈ ర్యాలీలో పాల్గొని భారత్‌కు వ్యతిరేకంగా విషం చిమ్మాడు. లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ కుమారుడే ఈ తల్హా సయీద్. 2024లో ఆ దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో లాహోర్ ఎన్ఏ 22 స్థానం నుంచి పోటీ- చేసి ఈ తల్హా సయీద్ ఓటమి పాలయ్యాడు. అతడు పాకిస్థాన్ మర్కజి ముస్లిం లీగ్‌కు అనుబంధంగా కొనసాగుతున్నాడు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో గతంలో చేసుకున్న సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. భారత్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ, ఇస్లామాబాద్, ఫైసలాబాద్ తదితర నగరాల్లో పీఎంఎంఎల్ ఆధ్వర్యంలో భారీగా ఆందోళనలు చేపట్టింది. ఈ ఆందోళనల్లో హాపీజ్ సయీద్ సైతం పాల్గొని భారత్‌కు వ్యతిరేకంగా విమర్శలు గుప్పించిన విషయం విధితమే. ఇక అంతర్జాతీయంగానే కాదు, పాకిస్థాన్‌లో సైతం లష్కరే తోయిబాపై నిషేధం ఉంది. 2008 ముంబై దాడులకు ఇతడే సూత్రధారి అని ఐక్యరాజ్యసమితి గతంలోనే ప్రకటించింది. అతడు ఈ పీఎంఎంఎల్ వెనుక ఉండి నడిపిస్తున్నాడనే చర్చ బలంగా సాగుతోంది.

## అక్రమ నిర్మాణానికి కార్మికుడి బలి

### జిహెచ్ఎంసి అధికారులపై కేసు నమోదు చేయాలని డిమాండ్



**శేరిలింగంపల్లి, మే 29 (నిఘా న్యూస్):** నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి కార్మికుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. మియాపూర్‌లోని మదినగూడలో నిర్మాణంలో ఉన్న భవనంలో కార్మికుడిగా పనిచేస్తున్న చత్తీస్గఢ్ కు చెందిన బికెన్ (21), ప్రమాదవశాత్తు భవనం మూడవ అంతస్తు నుండి క్రింద పడిపోయాడు. ఘటనలో తీవ్రంగా గాయపడి తీవ్ర రక్తస్రావాంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించి, భవన యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మదినాగూడలో కొనసాగుతున్న నిర్మాణం యాజమాన్యం సరైన రక్షణ చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదం చోటు చేసుకుందని కార్మిక సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. యాజమాన్యం మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల స్వాధీనం



**తూప్రాన్, మే 29 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పోతురాజు పల్లి సమీపంలో అక్రమంగా గోవులను తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు పోలీసులు చేరుకొని ఆవులను తరలిస్తున్న డీసీఎం ను పట్టుకొన్నారు. డీసీఎం లో పరిశీలించగా 35 నుండి 40 వరకు గోవులు ఉన్నాయి, డీసిఎం డ్రైవర్ ను ఆరా తీయగా గజ్వేల్ నుండి తీసుకురావడం జరిగిందని తెలిపినాడు తక్షణమే తూప్రాన్ ఎస్ఐ శివానందం, పోలీస్ సిబ్బంది మాసాయిపేట మండలం రామంతపూర్‌లో ఉన్న గోసంరక్షణ శాలకు వాటిని తరలించారు.

# ఒరిస్సాలో జూనియర్ హిడ్మా అరెస్ట్

### ఎ కే 47 స్వాధీనం ఇతర సామాగ్రి స్వాధీనం






**చింతూరు, మే 29 (నిఘా న్యూస్):** ఒరిస్సా రాష్ట్రంలోని బైపర్ గూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెట్ గూడ గ్రామ సమీప అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారం అందుకున్న ఇంటెలిజెన్స్ పోలీసుల ఎస్పి శ్రీపద్ కస్యప్, ఎ సి పి దివ్య ప్రసాద్ పరిదా నేతృత్వంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ గాలింపు చర్యల్లో కుంజం హిడ్మా (జూనియర్ హిడ్మా) అనే కొరపుట్ మావోయిస్టు ఏరియా కమిటీ మెంబర్, తన ఆయుధమైన ఏకే 47 తో లొంగి పోయాడు. 35 రౌండ్స్ గల ఒక మ్యాగజైన్, 27ఎలక్ట్రిక్ డిటనేటర్స్, నాన్ ఎలక్ట్రిక్ రిటైనేటర్స్ 90, రెండు కేజీల గన్ పౌడర్, మావోయిస్టు సాహిత్యం, వాకి టాకీ , రెండు స్టీల్ డబ్బాలు, రెండు రేడియోలు, నాలుగు టార్చ్ లైట్ లు తదితర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. లొంగి పోయిన ఎసిఎంది చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసుర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనగూడ గ్రామమని అధికారులు తెలిపారు. ఇతను పై చత్తీస్గడ్ ప్రభుత్వం ఐదు లక్షలు, ఒరిస్సా ప్రభుత్వం మూడు లక్షలు రివార్డు ఉందని తెలిపారు. చతిస్గడ్ రాష్ట్రంలో మావోయిస్టులపై ఉక్కు పాదం మోపింది. ఒకపక్క పెరుగుతున్న గాలింపు చర్యలు, ఎన్కౌంటర్లు, లొంగుబాటు అవుతున్న మావోయిస్టుల నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయి తమ ప్రాణాలు దక్కించుకుంటున్నారు. కేంద్ర రక్షణ మంత్రి అమిద్ షా 2026 కల్లా మావోయిస్టు రహిత దేశంగా భారతదేశాన్ని నిలబెడతామని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి ఐదు కిలోమీటర్ లకు ఒక భద్రత దళాల క్యాంపు, ప్రతిరోజు గాలింపు చర్యలు, ఎన్కౌంటర్ లు జరుగుతూనే ఉన్నాయి. దీంతో మిగిలి ఉన్న మావోయిస్టులు ప్రతిరోజు లొంగిపోతున్నారు.

## సేవాలాల్ తండాలో మహారాజ్ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**బోనమెత్తిన ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే మల్లారెడ్డి పూజలు**





**మేడ్చల్, మే 29 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సేవాలాల్ తండా లోని సేవాలాల్ మహారాజ్ ఆలయ మూడవ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బోగ్ బండార్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏమ్మెల్సి కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు బోనాలు, సంప్రదాయ నృత్యాలతో డప్పు కళాకారులతో ఘన స్వాగతం పలికారు. పోతరాజు విన్యాసాలు, సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్వహకులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, సందీప్ గౌడ్, మాజీ చైర్ పర్సన్ మేకల కావ్య, మాజీ జెడ్పిటిసి అనిత, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్కౌంటర్ మృతురాలు భూమికకు నివాళులు



**షాద్‌నగర్, మే 29(నిఘా న్యూస్):** ఈ నెల 21న జరిగిన ఎన్కౌంటర్ లో కేశంపేట మండలం వేణుల్నర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మి అలియాస్ భూమిక మృతిచెందిన విషయం తెలిసిందే. ఆమె మృతదేహాన్ని తీసుకురావటానికి కుటుంబ సభ్యుల చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వీటిని వ్యతిరేకిస్తూ షాద్ నగర్‌లో ప్రజాసంఘాల నిరసనలు కూడా జరిగాయి. విజయలక్ష్మి అలియాస్ భూమిక శవాన్ని తీసుకురాలేక కనీసం ఆఖరి చూపు కూడా చూసుకోకుండా బాదాతప్త హృదయాలతో తిరిగి వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులు గురువారం ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, నరేందర్ గౌడ్, నర్సింలు గౌడ్, వన్నాడ శివ గౌడ్, సాయి కిరణ్ గౌడ్ బంధు మిత్రులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట చెరువులో గుర్తు తెలియని శవం

**శామీర్‌పేట, మే 29 (నిఘా న్యూస్):** శామీర్ పేట పెద్ద చెరువులో గుర్తు తెలియని వ్యక్తి శవం గురువారం గుర్తించిన శామీర్ పేట పోలీసులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షామీర్ పేట్ పెట్రోలింగ్ సిబ్బంది కట్ట మైసమ్మ వద్ద పెట్రోలింగ్లో ఉండగా షామీర్ పేట్ చెరువు వద్ద కొంతమంది గుమిగుడడం చూసి అక్కడికి వెళ్లి చూడగా సుమారు (30) సంవత్సరాలు వయసు కలిగిన మగ వ్యక్తి ఒంటిపై ఎటువంటి బట్టలు లేకుండా కేవలం అండర్వేర్ తో శామీర్ పేట చెరువులో మునిగి చనిపోయి ఒడ్డుకు కొట్టుకు వచ్చినట్టుగా కనబడింది. ఇట్టి విషయమై పెట్రోలింగ్ సిబ్బంది కంప్లైంట్ ఇవ్వగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పరిశీలించగా ఇట్టి మృతదేహం మూడు, నాలుగు రోజుల నుండి నీళ్లలో ఉండడం వలన కుళ్ళిన స్థితిలో లభించింది. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి మృతుని యొక్క వివరాలు ప్రస్తుతానికి తెలియరాలేదని పోలీసులు తెలిపారు. అనంతరం శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తాగిన మైకంలో ఘర్షణ : ఒకరి మృతి



**మనోహరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండలం కాళ్లకల్ పరిధిలోని కిసాన్ ఇండస్ట్రీస్ ఎస్ ఎల్ఎల్‌సిపి కంపెనీలో ఇద్దరూ స్నేహితులు కేరళ రాష్ట్రానికి చెందినవారు బ్రతుకు దెరువు నిమిత్తం పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఇద్దరు కలిసి మద్యం సేవించిన అనంతరం వ్యక్తిగత దూషణతో గొడవ పడగా నలీన్ అనే వ్యక్తి క్రింద పడగా తలకు భారీ గాయం కావడంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తూప్రాన్ డిఎస్పి నాగేందర్ గౌడ్, సిఐ రంగాకృష్ణ, ఎస్ఐ సుభాష్ గౌడ్ లు ఘటనా స్థలికి చేరి మృతుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకున్నారు. మృతుడితో పాటు ఉన్న వ్యక్తి పరారీలో ఉండగా తూప్రాన్ సిఐ రంగాకృష్ణ వీరి సిబ్బంది కలసి పారిపోయిన వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.



## కురుమలను యాదవుల్లో.. కలిపేందుకు కుట్రలు

- రెండు దశాబ్దాలుగా కురుమ సంఘంలో నియంతృత్వ పోకడలు
- గొల్ల కురుమలు అంటూ ప్రచారం చేస్తున్న ఎగ్గే మల్లేశం
- గొల్ల కురుమల రిజర్వేషన్లు వేరు వారి పద్ధతులు వేరు
- ప్రశ్నించిన వారిపై పోలీసు కేసులు
- రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడిని
- ఓడించేందుకు కలిసి రండి
- తెలంగాణ కురుమ సంఘం ఉపాధ్యక్షులు కోశికే శ్రీనివాస్ కురుమ

**హైదరాబాద్, మే 29 (నిఘా న్యూస్):** రాష్ట్ర కురుమ సంఘంలో ఒక విధానపరమైన, ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగవలసిన ఎన్నికలను ప్రస్తుత అద్యక్షుడు ఎగ్గె మల్లేశం అంగబలం, అర్థబలం, అధికార బలం, చూపిస్తూ సంఘం అంటే తమ యావదాస్తిగా భావిస్తున్న ఎగ్గే మల్లేశంకు ఈ ఎన్నికల్లో తగ్గిన గుణపాఠం చెప్పాలని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొశికే శ్రీనివాస్ కురుమ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాళ్ళకి నచ్చిన, మెచ్చిన వారికి పదవులు కట్టబెడుతూ, ప్రశ్నించిన వారిపై పోలీసు కేసులు పెడుతూ నియంతృత్వ ధోరణి కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. కురుమ సంఘం అధ్యక్షుడిగా పూటకో పార్టీ మారుతూ కురుమ సంఘాన్ని తన స్వార్థప్రయోజాల కోసం వాడుతున్నారని ఆయన ఆరోపించారు. గత 20ఏండ్లుగా కురుమల సామాజిక రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కోసం పాటుపడకుండా నియంతృత్వ పోకడలతో, కురుమ సంఘాన్ని అస్తిత్వం లేకుండా అధోగతి పాలు చేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణా రాష్ట్రం బీసీ కులాల్లో రెండో అతిపెద్ద జనాభా కలిగిన కురుమ సంఘాన్ని ఉనికి కోల్పోయే విధంగా చేసాడు. కురుమ, యాదవుల రిజర్వేషన్లు వేరైనప్పటికీ, బహిరంగ సభలలో కురుమ గొల్లలు/గొల్ల కురుమలు ఒక్కటేనని ప్రచారం చేసి కురుమ కులాన్ని యాదవ కులంలో కలిపే కుట్రలు చేసి తెలంగాణ రాష్ట్రంలో అత్యంత తక్కువ జనాభా కలిగిన కులంగా దిగజార్చడం జరిగింది. సమర్ధవంతమైన కొత్త నాయకత్వాన్ని, రాజకీయ పార్టీలకు అతీతంగా ఉండి అందరినీ కలుపుకొని పోయే వారికి ఇవ్వడానికి వ్యతిరేకిస్తున్నారు. సంఘం అంటే ఎవ్వని జాగీరు కాదు,చుట్టం కాదు అని ప్రత్యామ్నాయ నాయకత్వం ఏర్పాటు కోసం అన్ని కురుమ సంఘాల నాయకులతో సమీక్షకు రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని జీహెచ్ఎంసీ లోని నాయకులకు, అన్ని సంఘాలకు అనగా కురుమ కులం హాక్కులు అస్తిత్వం, కురుమల ఆత్మగౌరవం కోసం పోరాడుతున్న తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు, కురుమ సంఘాల జేఏసీ నాయకులు, కురుమ యువ చైతన్య సమితి, కురుమ సంఘం నాయకులు, పాలమూరు కురుమ సంఘం, నాయకులు, కురుమ రిజర్వేషన్ పోరాట సమితి, మేధావులు, విద్యార్ధి సంఘాల నాయకులు, కురుమ యువత రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని కురుమ సంఘం సభ్యత్వ నమోదు, ఎన్నికల ప్రక్రియపై చర్చించుటకు, కురుమ సంఘంలో కొత్త ఒరవడిని తెచ్చేందుకు తమవంతు బాధ్యతగా భావించి అందరూ పాల్గొనాలని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కౌశిక్ శ్రీనివాస్ కురుమ పిలుపునిచ్చారు.

### కురుమ సంఘం భవనాన్ని... లీజుకు ఇవ్వడంపై మంత్రికి ఫిర్యాదు

**నారాయణ విద్యాసంస్థలతో ఒప్పందం చేసుకోవడాన్ని వ్యతిరేకించిన నేతలు**



**హైదరాబాద్,మే29 (నిఘా న్యూస్):** హైదరాబాదులోని మినిస్టర్స్ క్వాటర్స్‌లో బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం, పాలమూరు కురుమ సంఘం, బీసీ సంఘాల నాయకులు, కలిసి కోకపేటలో నిర్మాణం చేసిన దొడ్డి కొమరయ్య కురుమ ఆత్మ గౌరవ భవనమును మాజీ ఎమ్మెల్సీ కురుమ సంఘం అధ్యక్షులు యెగ్గే మల్లేశం కురుమ, నారాయణ విద్యాసంస్థల వారికి లీజ్ కు ఇవ్వడాన్ని ఖండించారు. కురుమ కులంలో ఉన్న పేద, మధ్యతరగతి, విద్యార్థులకు హాస్టల్ వసతి కోసం నిర్మానించిన విషయాన్ని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక జనాభా కలిగిన కురుమ కులస్తులు ఉన్నారని అందులో ఎక్కువ పేద వారే ఉన్నారని ఆర్థికంగా లేకపోవడం వల్ల అనేకమంది విద్యార్థులు ఉన్నతమైన విద్యను చదవలేక మధ్యలోనే విద్యను ఆపివేస్తున్నారని అన్నారు. అలాంటి విద్యార్థుల కోసము దొడ్డి కొమరయ్య కురుమ భవనాన్ని వసతి గృహముగా ఏర్పాటు చేసినట్లయితే పేద కురుమ విద్యార్థులందరికీ ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. పేద కురుమ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఆ భవనాన్ని ప్రైవేటు పరం కాకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు కోశిక శ్రీనివాసరావు కురుమ, పాలమూరు కురుమ సంఘం అధ్యక్షులు మాదారం కృష్ణ కురుమ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు అడ్వకేట్ జక్కుల వంశీకృష్ణ కురుమ రాంగోపాల్ కురుమ దొడ్డి శ్రీనాథ్ కురుమ దొడ్డి రమేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## చురుగ్గా బతుకమ్మ కుంట సుందరీకరణ పనులు

**మరో రెండు నెలల్లో అందు బాటులోకి..!**



**అంబర్‌పేట, మే 29(నిఘా న్యూస్):** అంబర్ పేట మండలం లోని బతుకమ్మ కుంటలో సుందరీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మాజీ ఎంపీ వి.హనుమంతరావు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ కుంట సుందరీకరణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినవిషయం తెలిసిందే. దీనికిగాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 కోట్లు మంజూరు చేసి, సుందరీకరణ పనులను హైడ్రాకు అప్పగించింది. గత నెలన్నర రోజులుగా హైడ్రా ఆధ్వర్యంలో బతుకమ్మ కుంటలో సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మధ్యలో లేక్ ను అభివృద్ధి చేస్తున్న అధికారులు, చుట్టూ వాకింగ్ ట్రాక్ ను నిర్మిస్తున్నారు. ప్రతి ఏడాది దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆడపడుచులు బతుకమ్మలను ఆడేందుకు, ఆడిన అనంతరం లేక్ లో వదిలెందుకు వీలుగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ రంగనాథ్ స్వీయ పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే కమిషనర్ పలుమార్లు బతుకమ్మ కుంటను సందర్శించి అధికారులు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఇక్కడ జరుగుతున్న పనుల స్పీడ్ చూస్తుంటే మరో రెండు నెలల్లో బతుకమ్మ కుంట ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా బతుకమ్మ కుంట పక్కన ఉన్న జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ స్థలంలో స్థానిక ప్రజల సౌకర్యార్థం అధునాతన కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఈ మేరకు డివిజన్ కార్పొరేటర్ పద్మ ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట వాసులు ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.

## హెచ్ఎంఐఎస్, రోటాసిల్ వ్యాక్సిన్, క్యాచ్ అప్ పై శిక్షణ





**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సి గౌరి**

**శామీర్‌పేట, మే 29 (నిఘా న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా" సీ.గౌరి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం అంతాయిపల్లిలోని సమావేశ మందిరంలో, శిక్షణ సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ ఎం ఐ ఎస్) రెండు డోసుల రొటాసిల్ వ్యాక్సిన్ పరిచయం టీకా క్యాచ్ అప్ క్యాంపెయిన్ పై సమీక్ష నిర్వహించడం జరిగింది. జిల్లాలోని అన్ని రిపోర్టింగ్ సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. వారికి డేటా నమోదు, కొత్త టీకా షెడ్యూల్ అమలు, ఎన్ఆర్వీ క్యాంపెయిన్ నిర్వహణపై పూర్తి వివరాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డా. సీ.గౌరి మాట్లాడుతూ పిల్లలను జబ్బుల నుండి రక్షించడంలో సమయానికి టీకాలు ఇవ్వడం చాలా ముఖ్యమని అన్నారు. అలాగే హెచ్ఎంఐఎస్ లో ఖచ్చితమైన ప్రతిఒక్కరి డేటా నమోదు చేయడం ద్వారా ఆరోగ్య వ్యవస్థను మెరుగు పరచవచ్చని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.శోభారాణి, జిల్లా టీకాకరణాధికారి డా.కౌశిక్ పాల్గొన్న సిబ్బందికి సాంకేతిక మార్గదర్శకత్వం అందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**జిల్లా కలెక్టర్‌ను అభినందించిన మంత్రులు**



**సిరిసిల్ల, మే 29 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా అధికారులను మంత్రులు అభినందించారు.జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7,808 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్–1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్–1,2 లో కలిపి 3,608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్–1,2 లో కలిపి 820 ఇండ్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి, మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్–1లో 42 ఇండ్ల మంజూరు పత్రాలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. ఫేజ్– 2లో 763 మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు. ఫేజ్ 1 కింద జిల్లాలో మొత్తం 439 ఇండ్లు మంజూరు చేయగా, 135 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయి. జిల్లాలోని 11 మండలాల్లో మొదలు పెట్టిన మోడల్ హౌస్ లలో బేస్మెంట్ లెవెల్ లో మూడు, రూఫ్ లెవెల్లో రెండు, స్లాబ్ లెవెల్ లో ఆరు ఇండ్లు ఉన్నాయి. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ లో గురువారం నిర్వహించగా, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు హాజరై ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా విశిష్ట సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను, జిల్లా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.

## నకిలీ విత్తనాల మాటే వినిపించకూడదు

**అమ్మేవారికి భయాన్ని కలిగించాలి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**




**ఖమ్మం, మే 29(నిఘా న్యూస్):** రాష్ట్రంలో నకిలీ విత్తనాల మాటే వినిపించకూడదని, నకిలీ విత్తనాలు విక్రయించేవారికి భయాన్ని కలిగించి, పుట్టగతులుండవన్న సందేశాన్ని పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘురామిరెడ్డి, రాందాస్ నాయక్ లతో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ వానాకాలం సాగు కోసం రాష్ట్రంలో ఎరువులు, విత్తనాలు కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే రికార్డు స్థాయిలో ఈ సీజన్లో 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం సేకరణలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ముందంజలో ఉండటం అభినందనీయమన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామని, ఇది ప్రభుత్వ విజయంగా భావిస్తున్నామన్నారు.

## వన మహోత్సవంలో... పండ్లు ఔషధ మొక్కలను నాటండి

**జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా**



**శామీర్‌పేట, మే 29 (నిఘా న్యూస్):** వన మహోత్సవంలో పండ్లు, ఔషధ మొక్కలను కూడా ఎక్కువగా నాటేలా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టరు హాజరైయారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో వన మహోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షకాలం ముందుగానే మొదలైనందున ఈ సారి మొక్కలు నాటే కార్యక్రమం వన మహోత్సవం కార్యక్రమాన్ని కూడా ముందుగానే అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషన్లతో వన మహోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని మున్సిపాలిటిలు మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని అందుకు అవసరమైన కార్యాచరణ, ప్రణాళిక దిశగా వెళ్లాలని సూచించారు. జిల్లాలో 70.604 లక్షల వరకు మొక్కలను రోడ్లకు ఇరువైపుల, ప్రభుత్వ పాఠశలలో,ప్రభుత్వ సంస్థల్లో మొక్కలను విరివిగా నాటి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ మొక్కలలో పండ్లు, ఔషధ మొక్కలతో పాటు ఈత మొక్కలను తప్పనిసరిగా 10శాతం నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి ప్రతిరోజు నీళ్లు అందించడం, ఎరువు వేయాలడం వంటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు నాటేందుకు సరిపడా స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. మొక్కలు నాటిన స్థలాలను జియో ట్యాగింగ్ ద్వారా వెబ్ సైట్ లో ప్రతిరోజు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా అటవీ శాఖాధికారి జానకిరాం, పర్యాటక శాఖాధికారి శ్రీధర్, ఆర్ అండ్ బిఈఈ శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, హౌజింగ్ పిడిరమణ మూర్తి, హెచ్ఎండిఎ, జిహెచ్ ఎంసి, అటవీ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com